



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 192 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ ఆదివారం 23 మార్చి 2025 పేజీలు : 12 వెల : 2/-


## 5 లక్షల వలసదారుల బహిష్కరణ

### ట్రంప్ సంచలన ఆదేశాలు..!



**వాషింగ్టన్ :** అమెరికాలో అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి వలసలపై ఉరుముతున్న డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు ఆ ప్రక్రియను అత్యంత వేగంగా ముందుకు తీసుకెళ్తున్నారు. ఇందులో భాగంగా భారీ ఎత్తున వలసదారుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. వలసల్ని సక్రమమా, అక్రమమా అన్న తేడా లేకుండా ముందు గుర్తింపు

మిగతా 2

### ఏపీలో పొత్తు లేకపోతే

## చంద్రబాబు గెలిచేవారు కాదు



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో పొత్తు లేకుంటే చంద్రబాబు గెలిచేవారు కాదన్న కేసీఆర్ మాట ఇప్పుడు చర్చనీయాంశమైంది.సింహం సింగిల్ గా వస్తుందని జగన్ అంటారు.. పొత్తులతోనే రాజకీయం అని చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు అంటారు.. ఏపీ రాజకీయాల్లో అన్ని సార్లు సీఎం అయినా చంద్రబాబు అయితే బీజేపీతో లేదంటే ఇతర పార్టీలతో

మిగతా 2

## జగన్ మౌనంపై మందకృష్ణ ఫైర్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో ఎస్సీ వర్గీకరణ వ్యవహారం కలకలం రేపుతోంది. ప్రభుత్వం తాజాగా అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేయడంతో పాటు దీనిపై నియమించిన ఏక సభ్య కమిషన్ రిపోర్టును కూడా ఆమోదించింది. దీనిపై మాల కులాలు మండిపడుతున్నాయి. ఈ నేపథ్యంలో అధికార కూటమిలో భాగస్వాములైన చంద్రబాబు, పవన్‌కు భిన్నంగా విపక్ష వైసీపీ

మిగతా 2

## జనంలోకి జనసేనాని !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనంలోకి రానున్నారు. ఆయన చాలా కాలంగా తాను ప్రజలతో ఉంటాను వారి ద్వారానే సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తామని చెబుతూ వచ్చారు. తాజాగా కర్నూలు పర్యటనలో పవన్ కళ్యాణ్ తన జిల్లా టూర్ల మీద కీలక సమాచారం అందించారు. త్వరలోనే తాను ప్రతీ జిల్లాలోనూ పర్యటిస్తానని చెప్పారు. అంతే కాదు ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో మూడు రోజులు పాటు ఉండి అక్కడ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ప్రభుత్వం తరఫున సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నామని కూడా చెప్పారు. దాంతో పవన్ జిల్లా పర్యటనలు ఉంటాయని అంటున్నారు. ప్రస్తుతం వేసవి కాలం కొనసాగుతున్నందువల్ల ఆయన పర్యటనలు ఎప్పటి నుంచి ప్రారంభిస్తారు అన్నది తెలియడం లేదు. అదే సమయంలో తొందరలోనే ఈ పర్యటనలు ఉంటాయని

మిగతా 2



## విడదల రజినిపై ఎఫ్ఐఆర్

- కేసు నమోదు చేసిన ఏసీబీ..
- ఐపీఎస్ జాషువాపైనా
- నిందితులుగా మరిది గోపి, పీఏ రామకృష్ణ
- జగన్ హయాంలో మైనింగ్ వ్యాపారిని బెదిరించి రూ.2.20 కోట్లు వసూలు
- కూటమి సర్కారులో బాధితుడి ఫిర్యాదు
- విజిలెన్స్ విచారణలో ఆధారాలు లభ్యం
- కేసు పెట్టాలని ఏసీబీకి సర్కారు ఆదేశం

అమరావతి, **విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ పాలనలో మైనింగ్ వ్యాపారిని బెదిరించి, రూ.2.20 కోట్లు వసూలు చేసిన వ్యవహారంలో మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు విడదల రజినిపై ఏసీబీ ఎట్టకేలకు కేసు నమోదు చేసింది. నాడు ఆమె అరాచకాలకు కొమ్ముకాసిన ఐపీఎస్ అధికారి జాషువాను ఈ కేసులో రెండో నిందితుడిగా చేర్చింది. అలాగే డబ్బుల కోసం మైనింగ్ వ్యాపారిని బెదిరించిన విడదల రజిని మరిది గోపితో పాటు ఆమె వ్యక్తిగత సహాయకుడు దొడ్డ రామకృష్ణను నిందితులుగా పేర్కొంది. అవినీతి నిరోధక శాఖలోని సెంట్రల్ ఇన్వెస్టిగేటివ్ యూనిట్(సీఐయూ) శనివారం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 7, 7ఏతో పాటు ఐపీసీలోని 384, 120బీ, బీఎన్ఎస్ఎస్ 173, 176 కింద నలుగురిపై అభియోగాలు నమోదు చేసింది.

**ఇదీ కేసు :** గత వైసీపీ ప్రభుత్వంలో చిలకలూరిపేట నియోజకవర్గం ఎడ్లపాడు మండలం విశ్వనాథునికండ్రిగలో ఉన్న లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్ యజమాని నల్లపనేని చలపతిరావును విడదల రజిని బెదిరించారు. ఐదు కోట్ల రూపాయలు ఇవ్వాలంటూ వ్యక్తిగత సహాయకుడు దొడ్డ రామకృష్ణ ద్వారా డిమాండ్ చేయించారు. ఆ తర్వాత అప్పటి గుంటూరు జిల్లా విజిలెన్స్ అధికారి జాషువాతో పాటు తన మరిది గోపిని రంగంలోకి దించారు. అయితే అన్ని అనుమతులూ తీసుకునే 10.163 హెక్టార్లలో మైనింగ్ చేస్తున్నామని, అక్రమాలకు పాల్పడలేదని, డబ్బులు ఎందుకు ఇవ్వాలని చలపతిరావు అభ్యంతరం చెప్పారు. దీంతో.. 'ఎమ్మెల్యే అడిగితే ఇవ్వాల్సిందే. లేదంటే 50 కోట్ల రూపాయలు జరిమానా తప్పదు' అంటూ ఐపీఎస్ అధికారి జాషువా బెదిరించారు. తన బృందంతో పాటు మైనింగ్, రెవెన్యూ అధికారులతో కలిసి 2020 సెప్టెంబరు 20న తనిఖీలు చేశారు. ఆ తర్వాత గుంటూరులోని తన కార్యాలయంలో జరిమానా విధించేందుకు అనుకూలంగా నివేదిక సిద్ధం చేయించారు. ఆ తర్వాత మరోసారి చలపతిరావును బెదిరించి బేరమాడారు. విధిలేని పరిస్థితుల్లో రెండు కోట్ల రూపాయలు ఇచ్చేందుకు చలపతిరావు అంగీకరించారు. 2021 ఏప్రిల్ 4న రాత్రి 11గంటల ప్రాంతంలో చిలకలూరిపేటలోని విడదల రజిని ఇంట్లో ఆమె మరిది గోపి చేతికి రెండు కోట్ల రూపాయల నగదు ఇచ్చారు. అయితే తమకు చెరో పది

మిగతా 2

### జగన్.. ఈ విషయం

## తెలుసుకో

### ఏపీ మంత్రి నారా లోకేష్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

తాజాగా ఏపీ ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలను రూ.600 కోట్లను విడుదల చేసింది. ఏపీ మంత్రి నారా లోకేష్ వైసీపీ అధినేత జగన్‌ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం గత ప్రభుత్వం అనుసరించిన విధానాలను అనుసరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. తాము ఇదే విధానాన్ని అనుసరిస్తున్నామని నారా లోకేష్ తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం బకాయిపెట్టిన సొమ్ములను ఆయా ఉద్యోగులు, విద్యార్థులకు చెల్లిస్తున్నామని చెప్పారు. అంతేకాదు.. ఆయా కార్యక్ర మాలను కూడా అమలు చేస్తున్నామన్నారు. తాజాగా ఏపీ ప్రభుత్వం విద్యార్థుల ఫీజు

మిగతా 2

## కలెక్టరేట్లో ఘనంగా ప్రపంచ జల దినోత్సవం



3

## వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాం



3

## జగన్ మౌనం... మోదీకి మద్దతివ్వడమే

### డీలిమిటేషన్‌పై చంద్రబాబు,పవన్ మాట్లాడాలి: వైఎస్ షర్మిల



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్:** నియోజకవర్గాల పునర్విభజనపై జగన్ మౌనం మోదీకి మద్దత్తు ఇవ్వడమేననా పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. డీలిమిటేషన్‌పై శనివారం ఆమె ఎక్స్‌లో స్పందించారు. జనాభా పాత్రిపదికన జరిగే డీలిమిటెషన్ ప్రక్రియతో దక్షిణాది రాష్ట్రాలకు జరిగే తీవ్ర అన్యాయంపై ఆమె లెక్కలతో సహా వివరించారు. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాల పోరాటానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని చెప్పారు. ఐక్యంగా పోరాటం చేస్తే తప్ప నియంత

మిగతా 2

## సీఎంఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి

### ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధికి ప్రాధాన్యం... ప్రభుత్వ ఆసుపత్రిలో అవినీతి‌చేస్తే ఇంటికే



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** ఆరోగ్యకర సమాజం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, విద్యకు,వైద్యానికి అధిక ప్రాధాన్యం ఆస్తోందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో శనివారం ఆరుగురికి రూ. 8 లక్షల విలువ చేసే సీఎం సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ సిటీ నియోజకవర్గంలో ఇంత వరకు 84 మందికి రూ. కోటి 18 లక్షల వరకు సీఎం సహాయ నిధి ద్వారా అందచేశామని చెప్పారు. గత వైసీపీ పాలనలో రాజమండ్రి సిటీలో ఒక్కరికీ కూడా ఇలా సహాయం చేయలేదని ఆయన విమర్శించారు. ఎన్టీఆర్ వైద్య సేవలు అందని పేదలకు ఈ విధంగా సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందిస్తున్నట్లు చెప్పారు. ఇంటికి పెద్ద కొడుకుగా

మిగతా 2

## డీఎంకే ఆహ్వానంపై జగన్ దొంగాట

### ప్రధాని మోదీకి లేఖ అంటూ ప్రచారం..
### లేఖలోనూ డీలిమిటేషన్‌పై నిర్ద్వంద్వ వైఖరిని వెల్లడించని వైనం



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల తరువాత అనేక కీలకమైన విషయాలపై తమ పార్టీ వైఖరిని స్పష్టం చేసేందుకు వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వెనుకాడుతున్నారు. నిర్మొహమాటంగా ప్రకటించాల్సిన అంశాలపై కూడా కప్పదాటు ధోరణిని అవలంభిస్తున్నారు. చట్టసభల్లో, పార్టీ వేదికలపై రాష్ట్రానికి, ప్రజలకు సంబంధించిన కీలకమైన అంశాలపై తన అభిప్రాయాన్ని ఆయన వెల్లడించడం లేదు. వివిధ రాజకీయ పార్టీలు ఎంత కవ్వించినా జగన్ మాత్రం పెదవి విప్పడం లేదు. తన పార్టీ నేతలను కూడా ఆయా కీలకాంశాలపై

మిగతా 2

### రైతులు సేద్యపు నీటి కుంటలను

## సద్వినియోగం చేసుకోవాలి



### శాసనసభ్యులు బత్తుల

**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని మధురపూడిలో సేద్యపు నీటికుంటల నిర్మాణానికి ప్రభుత్వం(ఫారం పాండ్) మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా శ్రీకారం చుట్టిందని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. శనివారం మధురపూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి, బత్తుల బలరామకృష్ణ

మిగతా 2

## జక్కంపూడి గణేష్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



### భారీ స్థాయిలో నమాజ్‌లో ముస్లిం సోదరులు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పవిత్ర రంజాన్ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు జక్కంపూడి గణేష్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం సిటీ, రూరల్ ప్రాంతాల నుంచి భారీ స్థాయిలో ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. శుక్రవారం రాజమహేంద్రవరం ఆనంద్ ఏజెన్సీ పందిరి హాల్లో భారీ స్థాయిలో ముస్లిం సోదరులు పాల్గొని నమాజ్ కార్యక్రమం అనంతరం ఇఫ్తార్ విందు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## సుంకాలపై సమష్టి పోరాటం

'స్నేహంలో చిత్తశుద్ధిలేని ముఖస్తుతి ఉన్నది'. అమెరికాకు రెండోసారి అధ్యక్షుడు అయిన తన స్నేహితుడు డోనాల్డ్ ట్రంప్‌ను పొగడ్తలతో ముంచెత్తిన మోదీ వలసలు, వీసాలు, వాణిజ్య సమతుల్యత, సుంకాలు, అణు ఇంధనం, దక్షిణ చైనా సముద్రం, బ్రిక్స్, క్వాడ్, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం మొదలైన అంశాలపై స్వదేశానికి అనుకూలంగా ట్రంప్‌తో సంప్రతింపులు జరపగలననే ఆశాభావంతో ఉన్నారు. అధ్యక్షుడు ట్రంప్ నాలుగు సంవత్సరాలు అధికారంలో ఉంటారు. అంతకు మించి ఉండరు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడో పదవీ కాలం ఇంకా నాలుగు సంవత్సరాలు ఉన్నది. మరోసారి కూడా ప్రధానమంత్రి కావాలని ఆయన ఆశిస్తున్నారని చెప్పవచ్చు. అయితే నాలుగు సంవత్సరాల ఉమ్మడి వ్యవధిలో సమస్యలు అన్నిటినీ పరిష్కరించడం సాధ్యం కాదన్నది స్పష్టం. రాబోయే అమెరికా ప్రభుత్వం రిపబ్లికన్ పార్టీది అయినా, డెమొక్రాటిక్ పార్టీది అయినా ట్రంప్ విధానాలను కొనసాగించక పోవచ్చు. ఈ సంభావ్య పరిణామమే భారత్‌కు మొదటి పాఠం కావాలి. ప్రభుత్వాధినేతల మధ్య వ్యక్తిగత స్నేహ సంబంధాలకు అతీతంగా పరిస్థితులను సమగ్రంగా చూడాలి. ట్రంప్ గురించి ప్రత్యేకంగా చెప్పేదేముంది? ఆయనకు ఒక స్నేహితుడు ఎప్పుడు శత్రువు అవుతాడో, ఒక శత్రువు ఎప్పుడు మిత్రుడు అవుతాడో ఎవరూ చెప్పలేరు. పాడ్‌కాస్టర్ లెక్స్ ఫ్రిడ్‌మాన్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో అధ్యక్షుడు ట్రంప్‌ను ప్రధాని మోదీ ఘనంగా ప్రశంసించారు. ఆయన వినమ్రతను, కష్టాల నుంచి బయటపడగల శక్తిని బాగా మెచ్చుకున్నారు. ద్వితీయ పర్యాయం అధ్యక్ష పదవీ కాలంలో సాధించాల్సిన లక్ష్యాల విషయమై ట్రంప్ మొదటిసారి కంటే బాగా సన్నద్ధమయ్యారని మోదీ అన్నారు. ఆయనకొక మార్గదర్శక ప్రణాళిక ఉన్నదని, వేసే ప్రతి అడుగు లక్ష్య పరిపూర్తికి తోడ్పడేదిగా ఉంటుందని మోదీ అన్నారు. మోదీ ఇంకా ఇలా అన్నారు: 'తాను నిర్దేశించిన లక్ష్యాలను సాధించగల శక్తిమంతమైన పాలనాదక్షుల బృందానికి బాధ్యతలు అప్పగించారు. సమర్థులైన ఆ అధికారులు అధ్యక్షుడు ట్రంప్ దార్శనికతను అమలుపరచగలరని నేను గట్టిగా విశ్వసిస్తున్నాను'. అమెరికా ప్రజలు అందరూ ఈ ప్రశంసతో ఏకీభవించకపోవచ్చు. సెనేటర్లు, ప్రతినిధుల సభ సభ్యులు అందరూ ఆయా ప్రభుత్వ విభాగాలకు ట్రంప్ ఎంపిక చేసుకున్న అధికారులు అందరూ శక్తి మంతులని, పాలనా దక్షులని భావించడం లేదు. ట్రంప్ దార్శనికత అమెరికాకు గానీ, ప్రపంచానికిగానీ శ్రేయస్సును సమకూర్చేదని అమెరికా ప్రజలు అందరూ భావించడం లేదు. డోనాల్డ్ ట్రంప్ తన దార్శనికతను అమలుపరచడమనేది భారత్‌కు శుభవార్త కాబోదు. తన లక్ష్యాల పరిపూర్తిలో ట్రంప్ సఫలమయితే దాని పర్యవసానాలు భారత్‌కు ఎలా ఉంటాయో చూద్దాం: సరైన పత్రాలు లేకుండా అమెరికాకు వలస వెళ్లిన భారతీయులు (దాదాపు 7 లక్షల మంది అని అంచనా) దాదాపుగా అందరినీ తిరిగి భారత్‌కు పంపించి వేస్తారుబీ అమెరికాలో గ్రీన్‌కార్డ్ ఉన్న భారతీయులకు అమెరికా శాశ్వత పౌరసత్వాన్ని నిరాకరించే అవకాశమున్నదిబీ విద్యార్థులు, వృత్తి నిపుణులకు జారీ చేసే హెచ్ 1బి వీసాల జారీని గణనీయంగా తగ్గించివేస్తారుబీ హార్లే డేవిడ్‌సన్ బైక్‌లు, బౌర్బన్ విస్కీ, జీన్స్, ఇతర అమెరికన్ సరుకులపై దిగుమతి సుంకాలను తగ్గించడం భారత్‌కు అనివార్యమవుతుందిబీ భారత్ నుంచి అల్యూమినియం, ఉక్కు ఎగుమతులు, బహుశా ఇంకా ఇతర భారతీయ సరుకులపై అమెరికా భారీ స్థాయిలో సుంకాలు విధించే అవకాశమున్నదిబీ భారత్‌లో ఉద్యోగాలను సృష్టించే పరిశ్రమలను నెలకొల్పకుండా అమెరికన్ ప్రైవేట్ పెట్టుబడులను నిరుత్సాహపరుస్తారు. అంతర్జాతీయ సంబంధాలలో ట్రంప్ పోకడల విషయాన్ని చూద్దాం. పనామా కాలువను అమెరికా తన నియంత్రణలోకి తీసుకుంటే నరేంద్ర మోదీ ఏ విధంగా ప్రతిస్పందిస్తారు? ఆ సముద్ర మార్గంలో భారత్, ఇతర దేశాల ఓడల రాకపోకలకు అనుమతించినంతవరకు ఎవరూ నిరసన తెలుపకపోవచ్చు. అయితే పనామా కాలువను అమెరికా తన నియంత్రణలోకి తీసుకోవడమనేది నిస్సందేహంగా ఒక దురాక్రమణే. అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘించడమే. గ్రీన్‌ల్యాండ్‌ను ఏదో ఒక విధంగా అమెరికా స్వాయత్తం చేసుకుంటే మోదీ ఏ విధంగా ప్రతిస్పందిస్తారు? గ్రీన్‌ల్యాండ్ మనకు సుదూరంలో ఉన్న దీవి కనుక, అమెరికా చర్యకు మనం ఆందోళనపడవలసిన అవసరం లేదని భారత్ భావిస్తుందా? కొన్ని 'దురాక్రమణలను' క్షమించవచ్చుగానీ రష్యా మరిన్ని ఉక్రెయిన్ ప్రాంతాలను, తైవాన్‌ను చైనా స్వాధీనం చేసుకుంటే భారత్ ఏ విధంగా ప్రతిస్పందిస్తుంది? ఆక్సాయిచిన్, అరుణాచల్‌ప్రదేశ్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకునేందుకు చైనా ప్రయత్నిస్తేనో?! భారత్, చైనాల మధ్య యుద్ధం తప్పక సంభవిస్తుంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

## 5 లక్షల వలసదారుల బహిష్కరణ

కోసం భారీగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో అక్రమంగా వలస వచ్చిన వారిని వెంటనే బహిష్కరిస్తుండగా.. సక్రమమని తేలిన వారిపైనా నిఘా పెంచుతున్నారు. ఇందులో భాగంగా డొనాల్డ్ ట్రంప్ సర్కార్ ఏకంగా 5.32 లక్షల మంది వలసదారులకు గతంలో ఇచ్చిన తాత్కాలిక హోదాను రద్దు చేసేసింది. అక్రమ వలసదారుల గుర్తింపులో భాగంగా ఇలా గతంలో తాత్కాలిక వలసదారులుగా వీరు పొందిన హోదాను రద్దు చేస్తున్నట్లు అమెరికా ప్రభుత్వం ప్రకటించింది. దీంతో పాటు వీరిని నెల రోజుల్లోగా వారి స్వదేశాలకు పంపేయబోతున్నట్లు కూడా ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ట్రంప్ ప్రభుత్వం తాజాగా తాత్కాలిక వలసదారుల హోదా రద్దు చేసిన వారిలో క్యూబా, హైతీ, నికరాగ్వా, వెనెజులా దేశాలకు చెందిన వారు ఉన్నట్లు తెలుస్తోంది. వీరంతా 2022 తర్వాత ఆయా దేశాల నుంచి వచ్చి అమెరికాలో స్థిరపడ్డ వారిగా ప్రభుత్వం చెబుతోంది. బైడెన్ హయాంలో వీరికి ఈ హోదా కేటాయించారు. ఇప్పటికే అమెరికాలో గ్రీన్ కార్డు దారులు, హెచ్1బీ వీసా దారులపై ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం ఇలా తాత్కాలిక వలసదారుల్ని లక్ష్యంగా చేసుకుంటుందని ఎవ్వరూ ఊహించలేదు. కానీ ఏకంగా 5.32 లక్షల మందికి తాత్కాలిక వలసదారుల హోదా రద్దు చేయడం ద్వారా ట్రంప్ పెనుసంచలనం రేపారు.

## చంద్రబాబు గెలిచేవారు కాదు

పొత్తు వల్లే ముఖ్యమంత్రి పీఠం దక్కించుకున్నారన్నది చరిత్ర చెబుతోంది. అయితే ఇదే ప్రతిపక్షాలకు ఆయుధమైంది. పొత్తు లేకుంటే చంద్రబాబు గెలిచేవాడు కాదని.. దమ్ముంటే ఒంటరిగా పోటీచేసి గెలవమను అంటూ వైసీపీ అధినేత జగన్ సైతం చాలా సార్లు సవాల్ చేశారు. అయితే ఏపీలో అవసరార్థం పొత్తు పెట్టుకొని గెలవడంలో తప్పు లేదని చంద్రబాబు, టీడీపీ వాదిస్తోంది. ఎవరి వాదన ఎలా ఉన్నా.. రాజకీయాల్లో గండరగండరుడు లాంటి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నుంచి ఈ మాట రావడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఏపీలో పొత్తు లేకుంటే చంద్రబాబు గెలిచేవారు కాదన్న కేసీఆర్ మాట ఇప్పుడు చర్చనీయాంశమైంది. తెలంగాణ రాజకీయాల్లో కీలక నేత, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత కె. చంద్రశేఖర్ రావు ఎర్రవల్లి ఫామ్ హౌస్ వేదికగా కార్యకర్తల సమావేశంలో చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీఆర్ఎస్ ఒంటరిగానే అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేయడం, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ వ్యాఖ్యల అంతరార్థాన్ని, రాజకీయ పరమైన చిక్కులను విశ్లేషిద్దాం. తెలంగాణలో మళ్లీ అధికారం తమదేనని కేసీఆర్ బలంగా విశ్వసిస్తున్నారు. గత ఎన్నికల్లో ఎదురైన ఎదురుదెబ్బల నుంచి పార్టీ ఇంకా కోలుకుంటున్న నేపథ్యంలో ఆయన చేసిన ఈ ప్రకటన కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపే ప్రయత్నంగా చూడవచ్చు. "సింగిల్గా అధికారంలోకి వస్తాం" అనే ఆయన ప్రకటన, ఇతర పార్టీల పొత్తుల గురించి తమకు ఎలాంటి ఆందోళన లేదని చెప్పకనే చెబుతోంది. అయితే ఆ 'కొందరు' ఎవరు అనే విషయాన్ని ఆయన స్పష్టంగా చెప్పకపోవడం గమనార్హం. తెలంగాణ ఏర్పాటులో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించినప్పటికీ, ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీ తెలంగాణను మోసం చేశారని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రధాన ప్రత్యర్థిగా భావిస్తున్న బీఆర్ఎస్, గతంలోని అంశాలను తెరపైకి తీసుకురావడం ద్వారా ప్రజల్లో వ్యతిరేకతను పెంచే ప్రయత్నం చేస్తోంది. ఇక ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు మరింత ఆసక్తికరంగా ఉన్నాయి. "కూటమి లేకుంటే ఏపీలో చంద్రబాబు అధికారంలోకి వచ్చేవారు కాదు" అని ఆయన పేర్కొనడం, పొత్తుల యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తోంది. ఇటీవలే జరిగిన ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ (టీడీపీ), జనసేన, బీజేపీ కలిసి కూటమిగా ఏర్పడి విజయం సాధించిన విషయం తెలిసిందే. ఒకవేళ ఈ కూటమి లేకపోతే ఫలితం మరోలా ఉండేదని కేసీఆర్ అభిప్రాయపడటం, ఏపీ రాజకీయాల్లో పొత్తుల పాత్రను స్పష్టం చేస్తోంది. అయితే, కేసీఆర్ ఈ వ్యాఖ్యలు ఎందుకు చేశారనేది ప్రశ్నార్థకంగా మారింది. తనకు మిత్రుడైన జగన్ కు మద్దతు తెలుపడానికా? లేదా చంద్రబాబు సర్కార్ ను టార్గెట్ చేయడానికా చేశారా? అన్నది ఆసక్తి రేపుతోంది. తెలంగాణ రాజకీయాలపై దృష్టి సారించిన ఆయన, పొరుగు రాష్ట్ర రాజకీయాలపై వ్యాఖ్యలు చేయడం వెనుక వ్యూహం ఏమిటనేది వేచి చూడాలి. ఈ నేలపై ఎవరూ శాశ్వతం కాదు. కార్యకర్తలంతా ఒక్కో కేసీఆర్ లా తయారవ్వాలి" అంటూ ఆయన కార్యకర్తలకు పిలుపునివ్వడం పార్టీని మరింత బలోపేతం చేసే ప్రయత్నంగా భావించవచ్చు. తన తరువాత కూడా పార్టీని నడిపేందుకు సమర్థులైన నాయకులు తయారుకావాలని ఆయన ఆకాంక్షించడం కనిపిస్తోంది.

## జగన్ మౌనంపై మందకృష్ణ ఫైర్

అధినేత వైఎస్ జగన్ మౌనంగా ఉంటున్నారు. దీనిపై మందకృష్ణ మాదిగ ఫైర్ అయ్యారు. ఎస్సీ వర్గీకరణపై ఏపీ శాసనసభ ఏకగ్రీవ తీర్మానం చారిత్రక విజయమని మందకృష్ణ మాదిగ తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై ఏకగ్రీవ తీర్మానం చేయడంలో సీఎం చంద్రబాబుదే కీలకపాత్ర అన్నారు. 1997-98లో తొలిసారి తీర్మానం ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబుదేనని ఆయన తెలిపారు. 30 ఏళ్ల పోరాటంలో అమరులైన వారికి ఈ విజయం అంకితమని అన్నారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా చంద్రబాబు న్యాయంవైపే నిలబడ్డారని ప్రశంసించారు. ఇచ్చిన మాట కోసం చంద్రబాబు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. 1997లో చంద్రబాబు తల్లి ఆశీస్సులు తీసుకుని తాను ఎస్సీ వర్గీకరణ కోసం పాదయాత్ర ప్రారంభించానని మందకృష్ణ గుర్తుచేసుకున్నారు. మోదీ, అమిత్‌షా, వెంకయ్య, కిషన్‌రెడ్డి తమకు అండగా నిలిచారన్నారు. మాదిగల ఉద్యమాన్ని గుర్తుచేస్తూ పవన్ కల్యాణ్ కూడా మద్దతిచ్చారన్నారు. అదే సమయంలో జగన్ ఉంటే ఎస్సీ వర్గీకరణను ఇక చూసేవాళ్లం కాదని మందకృష్ణ తెలిపారు. కనీసం వినతిపత్రం ఇచ్చేందుకూ జగన్ తమకు అనుమతి ఇవ్వలేదన్నారు. ఎస్సీ వర్గీకరణపై తమ అభిప్రాయాన్ని వైసీపీ ఇంకా చెప్పలేదన్నారు.

## జనంలోకి జనసేనాని !

అంటున్నారు. ఇక జనంలో ఉంటే సమస్యలు తెలుసుకోవచ్చునని పవన్ భావిస్తున్నారు. అంతే కాకుండా ప్రభుత్వంలో ఉండడం వల్ల వీలైనన్ని సమస్యలను పరిష్కరించవచ్చు అని ఆలోచిస్తున్నారు. అంతే కాదు గ్రౌండ్ లెవెల్ లో ప్రభుత్వం పట్ల ప్రజల ఆలోచనలు ఎలా ఉన్నాయో కూడా దగ్గరుండి తెలుసుకోవచ్చు అని కూడా భావిస్తున్నారు. వాటిని బట్టి ప్రభుత్వ కార్యక్రమాలు విధానాలు కూడా వీలైతే మధింపు చేసుకోవచ్చు అని అంటున్నారు. మరో వైపు చూస్తే వైసీపీకి ఏ మాత్రం చాన్స్ ఇవ్వరాదని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గట్టిగా భావిస్తున్నారు. ప్రజలలో ఏ మాత్రం వ్యతిరేకత పెరిగినా సొమ్ము చేసుకునే ఆస్కారం విపక్షంగా వైసీపీకి ఉందని అందువల్ల ఆ విధమైన పరిస్థితి లేకుండా తామే రంగంలోకి దిగాలని భావిస్తున్నారు అని అంటున్నారు. ఇక పవన్ రాయలసీమ మీద ఫోకస్ ని కూడా కొనసాగిస్తున్నారు. ఆయన ఏ కార్యక్రమం చేపట్టినా రాయలసీమ జిల్లాలనే ఎంచుకుంటున్నారు. జనసేనకు విస్తరించేందుకు అవకాశం ఉన్న రాజకీయ క్షేత్రంగా రాయలసీమను ఆయన భావిస్తున్నారు. తాజాగా ప్రపంచ జల దినోత్సవం వేళ రాయలసీమకు వచ్చి అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాయలసీమను రతనాల సీమను చేస్తామని కూడా పవన్ హామీ ఇచ్చారు. రాయలసీమ అభివృద్ధికి తమ ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. రోడ్లు ఇతర మౌలిక సదుపాయాలను తాము పెద్ద ఎత్తున పది నెలల కాలంలో చేపడుతున్నామని చెప్పారు. రాయలసీమకు పూర్వవైభవం తీసుకుని వస్తామని అన్నారు. గత ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని విస్మరించింది అని ఆయన విమర్శించడం వెనక కూడా వైసీపీ నిర్వాకాల గురించి సీమ వాసులకు వివరించడమే అని అంటున్నారు. మొత్తానికి జనంలోకి జనసేన అధినేత వస్తే కనుక ఆ ప్రభావం ఎలా ఉంటుందో చూడాల్సి ఉంది.

## విడదల రజినిపై ఎఫ్ఐఆర్

లక్షలు ఇవ్వాలంటూ చలపతిరావును గోపి, జాషువా డిమాండ్ చేశారు. దీంతో వ్యాపార భాగస్వామి నంబూరి శ్రీనివాసరావు, పెరవలి నాగవంశీ ద్వారా విడదల గోపికి చిలకలూరిపేటలో, జాషువాకు గుంటూరులో వారు అడిగినంత మొత్తం అందజేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విడదల రజిని, జాషువాపై బాధితుడు చలపతి రావు ఈ మేరకు ఫిర్యాదు చేశారు.

మొదట విజిలెన్స్‌తో విచారణ

చలపతిరావు ఫిర్యాదుపై విచారించి వాస్తవాలు వెలికితీసి నివేదిక ఇవ్వాలంటూ కూటమి ప్రభుత్వం విజిలెన్స్ అధికారులను ఆదేశించింది. దీంతో రంగంలోకి దిగిన విజిలెన్స్ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేశారు. అప్పట్లో జాషువాతో పాటు తనిఖీలకు వెళ్లిన అధికారుల వాంగ్మూలాలు తీసుకున్నారు. జాషువా చెబితేనే తాము వెళ్లామని, విజిలెన్స్ ప్రధాన కార్యాలయానికి ఈ వ్యవహారం గురించి తెలియదని అధికారులు వెల్లడించారు. దీంతో గ్రామస్థులు ఎవరూ స్టోన్ క్రషర్‌పై ఫిర్యాదు చేయలేదని, మాజీ మంత్రి విడదల రజిని ఆదేశాల మేరకే జాషువా బెదిరించారని విజిలెన్స్ తేల్చింది. డబ్బులు చేతులు మారినట్లు ఆధారాలతో సహా నివేదిక ఇచ్చింది. దీంతో ఫిబ్రవరి 10న కేసు నమోదు చేయాలని ఏసీబీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

జాషువాపై చర్యలకు సిఫారసు

చట్టాన్ని ఉల్లంఘించిన ఐపీఎస్ అధికారి జాషువాపై చర్యకు విజిలెన్స్ సిఫారసు చేసింది. ఆలిండియా సర్వీస్ రూల్స్ 1970 ప్రకారం జాషువా చాలా పెద్ద తప్పు చేశారని పేర్కొంది. సివిల్ సర్వీస్ అధికారి చట్టాన్ని పక్కనబెట్టి, పైఅధికారుల అనుమతి లేకుండా అధికార పార్టీ నేతల స్వప్రయోజనాల కోసం పనిచేయడాన్ని నేరంగా పరిగణించింది. ఎలాంటి ఫిర్యాదు లేకున్నా మైనింగ్ వ్యాపారిని బెదిరించడంతో పాటు పది లక్షల రూపాయలు తీసుకోవడంపై చర్య తీసుకోవచ్చని పేర్కొంది. వైసీపీ హయాంలో కృష్ణా, చిత్తూరు ఎస్పీగా పనిచేసిన జాషువా ఆ పార్టీ నేతల అరాచకాలకు వంతపాడినట్టు ఆరోపణలున్నాయి.

నాడు ఎన్నో అరాచకాలు

జగన్ అరాచక పాలనలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, కొందరు ఐపీఎస్‌లు మాఫియాగా ఏర్పడి వ్యాపారస్తుల్ని బెదిరించారు. వైసీపీ ప్రభుత్వంలో ఎవరు వ్యాపారాలు చేసుకోవాలన్నా ఆ పార్టీ నేతలకు కప్పం కట్టి తీరాల్సిందే. బిహార్ లాంటి చోట్ల నడిచే దందాకు ఏపీలో కొందరు మంత్రులు తెరతీశారు. సకల శాఖల మంత్రిగా పేరున్న నాయకుడి అండదండలతో రెచ్చిపోయారు. అలాంటి మంత్రుల్లో విడదల రజిని ఒకరు. విదేశాల నుంచి వచ్చి 2019లో చిలకలూరిపేట ఎమ్మెల్యేగా వైసీపీ తరఫున గెలిచారు. ఆమె ప్రజాసేవ కన్నా వసూళ్లపైనే ఎక్కువ దృష్టి పెట్టారు.

## జగన్.. ఈ విషయం తెలుసుకో

రీయింబర్స్‌మెంటు బకాయిలను రూ.600 కోట్లను విడుదల చేసింది. ఈ సొమ్ములు.. జగన్ హయాంలో చెల్లించాల్సి ఉందని.. కానీ, ఆయన చెల్లించకుండా విద్యార్థులను మోసం చేసి వెళ్లిపోయారని.. కానీ, తాము విద్యార్థులకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతో ఆర్థిక ఇబ్బందు లు ఉన్నప్పటికీ.. బకాయి నిధులు విడుదల చేసినట్టు మంత్రి లోకేష్ పేర్కొన్నారు. అదేవిధంగా ఉద్యోగులకు ఇవ్వాల్సిన డీఏ బకాయిలను కూడా ఇస్తున్నామన్నారు. జగన్ అధికారం చేపట్టిన తర్వాత.. గత టీడీపీ ప్రభుత్వం చేపట్టిన అన్ని పనులను నిలిపి వేశారని లోకేష్ గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు నిర్మించారన్న కారణంగా రూ.9 కోట్ల విలువైన ప్రజాభవన్‌ను నేల మట్టం చేశారని, రాజధాని అమరావతిని నిలిపివేసి.. మూడు రాజధానుల పేరుతో మూడుముక్కలాట ఆడారని గుర్తు చేశారు. అంతేకాదు.. చంద్రబాబు హయాంలో నియమితులైన ఏపీపీఎస్సీ చైర్మన్ సహా అనేక మందిని బలవంతంగా పంపించేశారని గుర్తు చేశారు. కానీ, ఒక ప్రభుత్వం.. గత ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలను కొనసాగించాలని లోకేష్ సూచించా రు. అది రాజ్యాంగ ధర్మమని, ప్రజాస్వామ్య స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ విషయాలను జగన్ తెలుసుకుంటే మంచిదని వ్యాఖ్యానించారు. జగన్ వంటి నిరంకుశ మనస్తత్వం.. ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదక రమని లోకేష్ చెప్పారు. అయినా.. వాస్తవాలు తెలుసుకుంటారని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు.

## మోదీకి మద్దతివ్వడమే

ప్రధాని నరేంద్ర మోదీకి బుద్ధి రాదని వ్యాఖ్యానించారు. ఏపీలో మోదీ పక్షం చంద్రబాబు, పవన్ కల్యాణ్ మౌనం వహించడం రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి కూడా నోరు మెదపక పోవడం అంటే... పరోక్షంగా డీలిమిటేషన్‌కు మద్దతును ప్రకటించినట్లేనని వ్యాఖ్యానించారు. రాజకీయాలు పక్కనపెట్టి టీడీపీ, జనసేన, వైసీపీ ముందుకు రావాలని షర్మిల డిమాండ్ చేశారు.

## సీఎంఎఫ్ చెక్కులు పంపిణీ

ఉంటానని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం పేదలను అన్ని విధాలా అందుకుంటున్నామని చెప్పారు. రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిని 15 రోజులకు ఒకసారి సందర్శించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మార్చురీ వద్ద డబ్బు అడిగితే కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులు బాధలో ఉంటే వారిని డబ్బు కోసం డిమాండ్ చేయడం పద్ధతి కాదని అందుకే అలా డబ్బు డిమాండ్ చేసిన భవానీ ప్రసాద్ ను విధుల నుంచి తొలగించామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేదలను డబ్బు కోసం డిమాండ్ చేయడం జరిగితే ఉద్యోగులను ఇంటికి పంపించేస్తామని ఆయన హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశంలో తమకు కావలసిన వాటిని డిమాండ్ చేశామని, పుష్కరాలకు అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు కోరామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. శాసనసభ్యుల ఆటల పోటీలు అద్భుతంగా జరిగాయని సంతోషం వ్యక్తం చేశారు. యలమంచిలి ఎమ్మెల్యే విజయ్ పరుగుపందెంలో గెలిచారని అది తాము ఊహించలేదని, మంత్రి అచ్చెన్నాయుడు కబడ్డీ కూతకు వస్తే అవతలి టీం వారు అందకుండా దూరంగా ఉండేవారని నవ్వుతూ చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలు అదుర్స్ అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమాలు పండుగ వాతావరణంలో ఇంతబాగా జరుగుతాయని ఎవరూ ఊహించలేదని అన్నారు. గత వైసీపీ పాలనలో శాసనసభ్యులకు ఇలాంటివి జరగలేదని అన్నారు. ఆడుదాం ఆంధ్ర అవినీతిపై అసెంబ్లీ తాను ఫిర్యాదు చేసిన విషయాన్ని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ రాంబాబు, నాయుడు మాస్టర్, దుత్తరపు గంగాధర్, వీరా రాము తదితరులు పాల్గొన్నారు.

## డీఎంకే ఆహ్వానంపై జగన్ దొంగాట

మాట్లాడవద్దంటూ కట్టడి చేశారు. తమ నాయకుడిని 'సింహం' అంటూ పిలుచుకున్న పార్టీ ముఖ్య నేతలెందరో తాజా పరిణామాలపై జగన్ ధోరణి చూసిన తరువాత 'మా నాయకుడు ఇంత పిరికివాడా..!' అంటూ కలత చెందుతున్నారు.

**డీఎంకే ఆహ్వానాన్నీ చెప్పుకోలేని దుస్థితి**

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజనకు సిద్ధమవుతోందన్న వార్త రాజకీయ వర్గాల్లో కలకలానికి, తీవ్ర చర్చకు దారితీసింది. దక్షిణాదిలోని పలు రాజకీయ పార్టీలు ఇప్పటికే దీనిపై తమ నిరసన స్వరాన్ని వినిపిస్తున్నాయి. ఈ విషయంలో డీఎంకే ఓ అడుగు ముందుకేసింది. చెన్నైలో బీజేపీయేతర రాజకీయ పక్షాలతో శనివారం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి రావాలంటూ వైసీపీతోపాటు టీడీపీ, జనసేనలకూ ఆహ్వానం పంపింది. 'మేం బీజేపీతో పొత్తులో ఉన్నాం. మేం ఈ సమావేశంలో పాల్గొనలేం. మా అభిప్రాయాన్ని సరైన వేదికపై వెల్లడిస్తాం' అంటూ టీడీపీ, జనసేన పేర్కొన్నాయి. వైసీపీ మాత్రం ఎలాంటి సమాధానం చెప్పకుండా మౌనం దాల్చింది. కనీసం డీఎంకే నుంచి ఆహ్వానం అందిందన్న విషయాన్ని చెప్పడానికి కూడా ఇబ్బంది పడింది. ఈ తంటాలన్నీ బీజేపీ అగ్రనేతలను... ప్రధానంగా మోదీ, అమిత్ షాలను ప్రసన్నం చేసుకోవడానికేనంటూ రాజకీయ పరిశీలకులు చెపుతున్నారు. శనివారం డీఎంకే నేత, కేంద్ర మాజీ మంత్రి కనిమొళి మాట్లాడుతూ, 'వైసీపీతో మాకు సత్సంబంధాలున్నాయి. రాజకీయంగా జగన్ మాకు మిత్రుడే. వచ్చే సమావేశాలకు వైసీపీ హాజరవుతుంది' అని ప్రకటించారు. ఈ ప్రకటన జగన్ రాజకీయ అస్పష్ట వైఖరిని ప్రపంచానికి చాటింది. డీలిమిటేషన్ అంశాన్ని ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారని గ్రహించిన జగన్... ఈ విషయంపై తన వైఖరిని తేటతెల్లం చేయడానికి ఇబ్బంది పడ్డారు. ఒక వేళ పార్టీ నేతలు ఎవరైనా మాట్లాడినా అది తన, పార్టీ వైఖరిగానే బీజేపీ నేతలకు చేరుతుందని భావించిన ఆయన వారి నోళ్లకూ తాళం వేశారు. బీజేపీ 'గుడ్‌లుక్స్' కోసం తాపత్రయపడుతున్న విషయానికి ముసుగు వేయడానికి ఆయన చేస్తున్న ప్రయత్నాలన్నీ బెడిసికొడుతున్నాయని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. డీఎంకే నుంచి తమకు ఆహ్వానం వచ్చిన విషయాన్ని ఎక్కడా ప్రస్తావించకుండా, కేవలం ప్రధాని నరేంద్ర మోదీకి జగన్ రాసిన లేఖను మాత్రమే పార్టీ వేదికగా ప్రచారం చేసుకోవడాన్ని ఈ కోణంలోనే చూడాలని వారు వివరిస్తున్నారు.

ఎస్సీ వర్గీకరణపైనా అంతే...

జగన్ అస్పష్ట ధోరణి పునర్విభజనకే పరిమితం కాలేదు. ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా నివేదికపైనా తన అభిప్రాయాన్ని చెప్పలేదు. 'మండలిలో ప్రవేశపెడితే వ్యతిరేకిస్తాం' అన్నంత వరకే పరిమితమయింది. ఈ అంశంపై తమ పార్టీ వైఖరిని మాజీ మంత్రి ఆదిమూలపు సురేశ్ వెల్లడించారు. ఆయన చేసిన ప్రకటన వైసీపీ వైఖరిపై మరింత గందరగోళాన్ని, అయోమయాన్ని సృష్టించింది. ఏకసభ్య కమిషన్ సిఫారసులకు మద్దతు ఇస్తున్నామనో, ఇవ్వడం లేదనో చెప్పకుండా... సభలో బిల్లు పెడితే తాము అనుసరించే పద్ధతుల గురించి మాత్రమే మాట్లాడారు. సమస్య ఉందో లేదో తేల్చుకోవడం, ఉంటే పరిష్కారాన్ని మాట్లాడడమన్న నేరు పోకడలకు వైసీపీ దూరంగా జరుగుతోంది. ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇస్తే మాలలకు, ఇవ్వకపోతే మాదిగలకు దూరం అవ్వాల్సి వస్తుందేమో అన్న భయంతో ఎటూ తేల్చకుండా తప్పించుకునే ధోరణిని అవలంబిస్తున్నారు. జగన్ తీసుకుంటున్న ఈ అస్పష్ట, అనిర్దిష్ట వైఖరులు రాబోయే కాలంలో రాజకీయ ప్రతిబంధకాలుగా మారతాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ప్రధానికి జగన్ రాసిన లేఖ సారాంశం

నియోజకవర్గాల పునర్విభజనతో దేశంలోని ఏ రాష్ట్రమూ నష్టపోకుండా చూడాలని ప్రధాని నరేంద్ర మోదీని వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి కోరారు. ఆయన రాసిన మూడు పేజీల లేఖలో... 'గత 15 సంవత్సరాలు దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా గణనీయంగా తగ్గుతోంది. జనాభా నియంత్రణ కార్యక్రమాలను ఆయా రాష్ట్రాలు నిజాయితీగా అమలు చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. జనాభా ప్రాతిపదికన చేసే డీలిమిటేషన్ ప్రక్రియతో పలు రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయన్న భయాలను పరిగణనలోకి తీసుకోవాలి. వారి సెంటిమెంట్‌ను గౌరవించాలి. లోక్‌సభలో ఏ రాష్ట్రమూ తమ ప్రాతినిధ్య బలాన్ని కోల్పోకుండా అవసరమైతే 84వ రాజ్యాంగ సవరణ చేపట్టాలి. డీలిమిటేషన్ ప్రక్రియను చేపట్టే ముందు అన్ని జాగ్రత్తలూ తీసుకోవాలి' అని జగన్ అభ్యర్థించారు.

## సద్వినియోగం చేసుకోవాలి

వెంకటకృష్ణ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సేద్యపు నీటి కుంటల నిర్మాణంలో భాగంగా మధురపూడిలో సేద్యపు నీటి కుంటల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ నీటి భద్రతతో భూగర్భ జలాలు పెరిగి, భావితరాలకు నీటిని పుష్కలంగా అందించి, వ్యవసాయం, పశు పోషణ అభివృద్ధికి నీటి కుంటలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రభుత్వం నిర్మిస్తున్న నీటి గుంటలను సన్న, చిన్న కారు రైతులందరూ సద్వినియోగం చేసుకొని, వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకొని, రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బత్తిన అశోక్ కుమార్, ఏపీవో భ్రమరాంబ, జన సైనికులు, రైతులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## జక్కంపూడి గణేష్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

వేణుగోపాలకృష్ణ, వైఎస్ఆర్సిపి మాజీ అధ్యక్షులు నందెపు శ్రీనివాస్, ఆకుల వీర్రాజు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు ఉదయం నుంచి నిష్ఠతో ఉపవాసాలు ఉండి నమాజ్ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. తన తండ్రి మాజీ కీర్తిశేషులు మంత్రి జక్కంపూడి రామ్మోహన్ రావు నుంచి కూడా ముస్లిం సోదరులకు రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఇచ్చే సంప్రదాయం ఉందని తెలిపారు. అల్లాహు ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరారు. ముస్లిం సోదరులతో ఈ అనుబంధం ఎల్లప్పుడూ కొనసాగాలని ఆకాంక్షించారు. మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి గణేష్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు జరుగుతుందని అన్నారు పవిత్ర రంజాన్ నాసాల ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధాలతో పూజలు నిర్వహిస్తారని వివరించారు. ఆ భగవంతుని కరుణాకటాక్షం రాష్ట్ర ప్రజలపై ఉండి శాంతి సామరస్యంతో మెలగాలని పిలుపునిచ్చారు. ఎవరికైనా ఆపద వస్తే జక్కంపూడి కుటుంబం ముందుంటుందని అన్నారు. జక్కంపూడి కుటుంబంపై అపారమైన గౌరవంతో ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొనడం సంతోషా దాయకమని వివరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క శ్రీ నగేష్, ఎన్ వి శ్రీనివాస్, కోడి కోట, పెంకె సురేష్, చోటు, ముస్లిం నాయకులు ఎండి ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం మార్చి/23/2025





www.viswamvoice.com

## యూనివర్సిటీ టాపర్‌గా హేమా విజిత

**- అమలాపురం రూరల్ రెడ్డిపల్లి వైద్య శాస్త్ర విద్యార్థిని**







**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** వైద్యశాస్త్రంకు సంబంధించి పీజీ పరీక్షలలో అమలాపురం మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ కరాటం హేమ విజిత విశాఖ పట్నం గీతం యూనివర్సిటీ టాపర్‌గా నిలిచినట్లు ఆమె తండ్రి. అమలాపురం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల కరస్పాండెంట్ కె.వి.ఆర్. ఎన్. నరసింహారావు శనివారం తెలిపారు. ఆమెకు యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో గోల్డ్ మెడల్. ప్రశంస పత్రంతో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అభినందించారు. ఈ సందర్భంగా హేమ విజితను శ్రీ వెంకటేశ్వర కళాశాల ప్రిన్సిపాల్ కె మనోహర్. సేవ రత్న కరాటం ప్రవీణ్. ఎండి శ్రావణ్ దిలీప్. కే పద్మావతి. వై వరప్రసాద్. సౌందర్య. డాక్టర్ ఎం శ్రీరామ్. ఎం.గోపాలరావు. ఎం.విజయలక్ష్మి. అఖిల్ కుమార్. శివప్రసాద్. రామారావు. వెంకటేశ్వరి. కుమారి. సత్తిరాజు తదితరులు అభినందించారు.

## నిండు శోకంతో ఇమామ్ అలీ 1406వ వర్ధంతి సందర్భంగా సందేశాన్నిస్తున్న మత గురువు మౌలానా హైదర్ అలీ



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం షియా ముస్లింల ఆరాధ్య దైవ దూత మహమ్మద్ ప్రవక్త అల్లుడైన హజరత్ ఇమామ్ అలీ వర్ధంతి వేడుకలను అమలాపురం 12వ వార్డు ముజాఫర్ సందులో గల ఆస్థానే అబ్బాసియ పీర్ల పంజాలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిండు శోకంతో జరిగాయి. వర్ధంతి రోజైన శనివారం ప్రత్యేక ప్రార్థనల్లో భాగంగా సుదూర ప్రాంతాల నుండి మహిళలు, వృద్ధులు, పిల్లలు,పెద్దలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పంజాలో వర్ధంతి విశిష్టతను ఒరిస్సా మత గురువు మహమ్మద్ హైదర్ అలీ వివరించారు. క్రీ.శ 661లో అలి నమాజు (ప్రార్థన)లో ఉండగా అబ్దుల్ రహ్మాన్ బిన్ ముల్జిం అనే క్రూరడు యుద్ధ ఖడ్గంతో తలను గాయపరచడంతో రంజాన్ నెల 21 వ రోజున అలి స్వర్గస్తులైన రోజును పురస్కరించుకుని ముస్లిం భక్తులు అందరూ ఆస్థానే అబ్బాసియా పంజాకు చేరుకుని కఠోర ఉపవాసాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వేడుకలను మసీదు అధ్యక్షులు నిసార్ హుస్సేన్ కార్యదర్శి కర్రార్ హుస్సేన్ నిర్వహించారు. భక్తులకు సకల సౌకర్యాలు కల్పించి కఠోర ఉపవాస దీక్షను విరమింపజేసి ప్రసాద వితరణ చేశారు. అనంతరం భక్తులకు భోజన సదుపాయం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ప్రపంచ శాంతి, ప్రజలంతా ఆర్థికంగా, భౌతికంగా బలపడాలని, ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాను ప్రార్థించారు.

## కలెక్టరేట్లో ఘనంగా ప్రపంచ జల దినోత్సవం

**- జల భద్రతతోనే భవిత సురక్షితం - కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్**









**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రపంచ జల దినోత్సవాన్ని నాబార్డ్ కోనసీమ జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ నందు శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జల సంరక్షణపై దిశానిర్దేశం చేస్తూ భవిష్యత్తులో ఎదుర్కొనబోయే నీటి యాజమాన్య సవాళ్ళను గురించి ప్రస్తావిచి తదనుగుణంగా శాస్త్రవేత్తలు, అధి కారులు, మరియు సంబంధిత సంస్థలు సంయుక్త ప్రణాళికలు రచించుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నీటి ప్రాముఖ్యత, సరఫరా, పరిరక్షణ అవసరాన్ని గుర్తు చేసుకోవడం దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు భవి ష్యత్తులో ఎదురయ్యే నీటి సంక్షోభాలను అధిగమిం చేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించాలనేది ప్రధాన లక్ష్యమన్నారు. 2025 ప్రపంచ జలదినోత్సవాన్ని హిమానీ నదాల సంరక్షణ, మంచినీటి వనరుల రక్షణ, వాతావరణ మార్పుల ప్రభావాన్ని అరికట్టే చర్యలపై చర్చించేందుకు ఉద్దేశించా రన్నారు నీటి వనరుల లభ్యత సుస్థిరంగా సాగేలా చేయడంలో హిమానీ నదాలదే కీలక పాత్రని అయితే భూతాపం హిమానీ నదాల వేగంగా కరగడంతో జల భద్రతకు తీవ్రమైన ముప్పును కలిగిస్తున్నాయని అధ్యయనాలు సూచిస్తున్నాయన్నారు హిమానీ నదాల సంరక్షణ అనేది కేవలం భౌగోళిక అంశమే కాదని. ఇది ప్రజలందరి ప్రగతికి, జీవన విధానానికి కీలకమన్నారు పరిశ్రమల కర్బన ఉద్గారాలు, వృక్ష సంపద నష్టం, సహజ వనరుల అధిక వినియోగం వంటి మానవ కార్యకలాపాల పెరుగుదలతో హిమాలయ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు అధికమవుతున్నాయన్నారు ఉష్ణోగ్రతలు పెరిగి సరస్సుల విస్ఫోటనం సంభవించి వరదలు రావడం, కొండ చరియలు విరిగిపడటం వంటి విపత్తులకు దారి తీస్తోందన్నారు. సమస్త జీవరాసులు ప్రజల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. దాని వల్ల దిగువ ప్రాంతాల్లో నివసించే కోట్ల మంది. దీర్ఘకాలిక సంక్షోభాన్ని ఎదుర్కొనే ప్రమాదముందన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నీటి



వనరుల పరిరక్షణ అనే అంశంపై జరిగిన ఈ సదస్సులో జాతీయ జల సంస్థకు చెందిన శాస్త్రవేత్త వై,శివ ప్రసాద్ పాల్గొని తమ పరిశోధనా అంశాలను సదస్సుకు హాజరైన వివిధ శాఖల అధికారులతో పంచుకున్నారు. కోనసీమ జిల్లా అటవీ అధికారి ఎం.వి ప్రసాద రావు పాల్గొని ప్రసంగిస్తూ, కోనసీమ జిల్లాలో తీరా ప్రాంత కొత్త, మడ అడవుల పరిరక్షణ, ఉప్పు నీటి ప్రవాహాలతో ముప్పు తదితర అంశాల పై చర్చించారు. సముద్ర తీరం వెంబడి ఉన్న మడ అడవుల సంరక్షణ ద్వారా తీరప్రాంత ప్రజా నీకం సంరక్షింపబడుతున్నారని అదేవిధంగా మత్స్య సంపద అభివృద్ధి ఈ అడవులు దోహద పడుతున్నా యన్నారు జీవవైవిధ్యం సమతుల్యత, జీవనోపాదులు పెంపుదలకు సహజ వనరుల బలోపేతానికి మడ అడవులు దోహదపడతా యన్నారు. అదే విధంగా, పరిసరాల పరిశుభ్ర త అనేది ఒక సామాజిక బాధ్యతగా పాటించటం ద్వారా మాత్రమే ఆరోగ్య కరమైన వాతావరణం సృష్టించడం సాధ్యపడుతుందని సూచించారు. ఈ సందర్భగా భవిష్యత్తులో వాతావరణంలో మార్పులు, జల వనరులపై దాని ప్రభావం సవాళ్లు ఎదుర్కొనాల్సిన అంశాలపై రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ జల సంస్థకు చెందిన శాస్త్రవేత్త శివప్రసాద్ పెరుగుతున్న వాతావరణ మార్పులవలన గోదావరి డెల్టా భూగర్భ జలవనరులలో పెరుగుతున్న సాలైనిటీ మరియు ఇతర మార్పులను నిశితంగా వివరించారు. ఇంకా ఈ కార్యక్రమములో జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా భూగర్భ జలవనరులు, నీటి లభ్యత సంరక్షణ అంశాలపై నీటి పారుదలశాఖ, వివిధ శాఖల అధికారులు చర్చించడతో పాటుగా జల సంరక్షణ భవిష్యత్ తరాలకు జల సంపద అందించే అంశాల భద్రతపై ప్రసం గించారు. నాబార్డ్ డి.డి.ఎం డాక్టర్ వై.యస్.నాయుడు తన ప్రెసెంటేషన్ ద్వారా వాతా వరణ మార్పులకు సంబంధించి నాబార్డ్ ద్వారా వ్యవసాయ మరియు అనుబంధ రగాలలో ప్రాజెక్టులు ఏర్పాటు చేయడంతో పాటుగా కాత్రేనికోన ప్రాంతంలో ఎండు చేపల తయారీ కొరకు సోలార్ డ్రైయర్స్ కొరకు నాబార్డ్ ద్వారా యూనిట్లు ప్రతిపాదించడం జరిగిందన్నారు. వాతావరణ మార్పుల చర్యలపై అవగాహన సదస్సు కు విచ్చేసిన అధికారులు, శాస్త్రవేత్తలు, ఎన్.జి.ఓ. తదితర చమురు సహజ వాయువు సంస్థల ప్రతిని ధులు లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో ఉమ్మడిగా చర్చించారు ఈ కార్య క్రమంలో ఎల్డీఎం కేశవ వర్మ, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

## సాయిప్రియ సేవా సమితి 138వ వారం అన్నదానం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం కేంద్రం పిఠాపురం పశువుల సంతలో సాయిప్రియ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాతలైన రైతులకుగా నిరవధికంగా వారానికి ఒకరోజు చొప్పున మధ్యాహ్నం పూట నిర్వహిస్తున్న అన్నదానం ఈ శనివారంతో 138వ వారానికి చేరుకుంది. అన్ని దానాల కన్న అన్నదానం మిన్న అన్న లోకోక్తి అనుసారం దేశానికి వెన్నెముకైన అన్నదాతకు పెట్టెడు అన్నం పెట్టి వారిని ఆదుకుంటే అదే మహా భాగ్యమని కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాస్ తలంచారు. గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామానికి చెందిన శ్రీనివాస్ చేబ్రోలు కేంద్రంగా తను వ్యవస్థాపక అధ్యక్షుడుగా సాయిప్రియ సేవా సమితి ద్వారా వివిధ ప్రజాభివృద్ధి సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్నసదుపాయ కేంద్రం పేరుతో పిఠాపురం పట్టణంలో పశువుల సంత కేంద్రంగా రైతులు, పశువుల బేరగాళ్ళైన మధ్యవర్తులు, స్థానిక వివిధ ఆస్పత్రులకు వచ్చే దూర ప్రాంతాల రోగులకూ ప్రతీ శనివారం మధ్యాహ్నం అన్నదానాన్ని నిర్వహిస్తూ ఉన్నారు. ఈ అన్నదానం ఈ శనివారంతో 138 వ వారానికి చేరుకుంది. దీనిని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో నిర్వహిస్తున్నారు. నేటి ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ ఆస్పత్రులకు వచ్చిన ఔట్ పేషెంట్లకు కలిపి 650 మందికి అన్నదానం చేశారు. అన్నార్తులు ఈ అన్న సదుపాయ కేంద్రంలో తమ ఆకలిని తీర్చుకున్నారు. వడ్డనలో స్వచ్ఛందంగా సేవలను అందించిన జ్యోతుల నాని, విప్పర్తి శ్రీనులను సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు అభినందించారు. తమ ఈ సేవలను పిఠాపురం పశువుల సంతకు వచ్చే అందరు రైతులూ సద్వినియోగం చేసుకోవాలని శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియా సేవా సమితి ప్రధాన కార్యాలయం ఓ ప్రకటనలో కోరింది.

## కష్టాల్లో ఉన్న పలువురు కుటుంబాలను పరామర్శించిన మంత్రి సుభాష్

**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం నియోజవర్గంలో ఇటీవల పలు కారణాలతో అకాల మరణం పొందిన పలువురు కుటుంబ సభ్యులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ పరామర్శించారు.కష్ట కాలంలో ఉన్న ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా,తోడుగా ఉంటామని ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ భరోసా ఇచ్చారు.తొలుత ఇటీవల నెలపర్తిపాడు గ్రామంలో అకాల మరణం చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు స్వర్గీయ వల్లూరి సురేష్ కుటుంబ సభ్యులను మంత్రి సుభాష్ శనివారం పరామర్శించారు.కూటమి పార్టీ విజయం కోసం, ముఖ్యంగా తన విజయం కోసం సురేష్ అవిశ్రాంతంగా కృషి చేశారని ఆయన సేవలను స్మరణకు తెచ్చుకున్నారు. ఇలాంటి కష్ట కాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఓదార్పు చెప్పారు.సురేష్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. అనంతరం వెల్ల గ్రామంలో ఇటీవల మరణించిన స్వర్గీయ. ఆకుల విజయలక్ష్మి కుటుంబ సభ్యులను,కె గంగవరం మండలం దంగేరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన స్వర్గీయ. ఓబులేని చిట్టమ్మ కుటుంబ సభ్యులను,అదే గ్రామంలో మరణించిన స్వర్గీయ పోలిశెట్టి



వెంకటాంబ (చిట్టితల్లి) కుటుంబ సభ్యులను, అలాగే ఉండూరు గ్రామంలో ఇటీవల మరణించిన స్వర్గీయ చిగురు పాటి తాతరాజు కుటుంబ సభ్యులను కూడా మంత్రి సుభాష్ పరామర్శించి ఓదార్చారు. మంత్రి సుభాష్ వెంట పలువురు కూటమి నాయకులు,గ్రామ పెద్దలు ఉన్నారు

## వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాం

- క్యాన్సర్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి
- రోగులకు గుంటూరులో ప్రైవేట్ హాస్పిటల్లో ఉచితంగా చికిత్స
- మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** సమాజాన్ని పీడిస్తున్న క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం సాయంత్రం వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్యాన్సర్ వ్యాధి బాధితులు,వారి సహాయకులుతో మంత్రి సుభాష్ తన క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. క్యాన్సర్ వ్యాధి పట్ల ఎవరు భయపడవద్దని, మనో ధైర్యంతో వ్యాధిని ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.వ్యాధి తీవ్రతను బట్టి మెరుగైన వైద్య సేవలు, అవసరమైన మందులు గుంటూరులోని ఒక ప్రైవేట్ హాస్పిటల్లో వైద్య సేవలు అందేలా ఇప్పటికే వైద్యులతో మాట్లాడామని, బాధితులు ముందుకొస్తే ఉచితంగా వైద్యం, మందులు అందిస్తామన్నారు. రామచంద్రపురం కెవిఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ నాగ సతీష్ కుమార్ కోట మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి ఏటా క్యాన్సర్ తో 70 వేలమంది చనిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు మామోగ్రఫి, పాప్ స్మియర్ పరీక్షలు, పురుషులు కొలనోస్కోపీ పరీక్షలు ముందుగా చేయించుకుని క్యాన్సర్ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.8 నుంచి 14 సంవత్సరాల మధ్య ఉన్న అమ్మాయిలు సర్వావాక్ వ్యాక్సిన్ ముందస్తుగా తీసుకుంటే క్యాన్సర్ ను రాకుండా అడ్డుకోవచ్చు అన్నారు. నిరంతరంగా దగ్గు,శ్వాస ఆడక పోవడం,బరువు తగ్గడం, అలసట, గడ్డలు, మల మూత్రాలలో రక్తం పడడం,నోటిలో పుండ్లు, తదితర లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుని వద్దకు వెళ్లాలని సూచించారు. మంచి ఆహారపు అలవాట్లు, రోజువారి వ్యాయామం, ఒత్తిడి లేని జీవితం అలవర్చుకోవడం ద్వారా క్యాన్సర్ వ్యాధి బారిన పడకుండా ఉండవచ్చు అన్నారు. మంత్రి సుభాష్ క్యాన్సర్ బాధితులకు,నిరుపేదలకు సహాయపడాలనే ఉన్నత ఆశయంతో ఈ సమావేశం ఏర్పాటు చేశారని తెలిపారు. వ్యాధి బాధితుల వివరాలు నమోదు చేయడంతో పాటు, అవసరమైన కొన్ని మందులను ఉచితంగా మంత్రి సుభాష్ తండ్రి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్‌పి హరీష్ మాధుర్ పుట్టినరోజు వేడుకలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** శనివారం అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ పుట్టినరోజు సందర్భంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసిన శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు . ఈ కార్యక్రమం లో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబు రాజు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు గొల్లకోటి చిన్న, మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గా మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మందేశ్వర (శనీశ్వర) స్వామి దేవస్థానం తైలాభిషేకాలు అన్నదానం ఆదాయం

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం,మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీమందేశ్వర స్వామి వారి దేవస్థానం శనివారం పురస్కరించుకుని ఈరోజు అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నారు. తైలాభిషేకములు ద్వారా రూ.1,70,490/-లు మరియు అన్న ప్రసాదం విరాళాలుగా రూ.34,815 /-లు మొత్తం వెరసి రూ.2,05,305/- ఆదాయం వచ్చిందని నల్లం సూర్య చక్రధరరావు, ఉప కమిషనర్ మరియు కార్య నిర్వహణాధికారి తెలియజేశారు.



## కోనసీమ తిరుపతి వాడపల్లి వెంకటేశ్వర స్వామి దర్శించుకుని క్యూలైన్ పరిశీలించిన డి.ఎస్.పి

**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ తిరుపతి శ్రీ వాడపల్లి వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న కొత్తపేట డిప్యూటీ సూపరెంటెంట్ ఆఫ్ పోలీస్ సుంకర మురళీమోహన్ స్వామివారిని దర్శించుకుని భక్తుల యొక్క సౌకర్యాలను మరియు సూచనలను అందించారు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో భక్తుల ప్రదక్షిణ మార్గాన్ని ప్రవేశిస్తున్న కొత్తపేట డిప్యూటీ సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ వారు మరియు ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్య నిర్వహణ అధికారి.





# ఘనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కవిత దినోత్సవం

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం శ్రీ కృతి వెంటి పెర్రాజు పంతులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రపంచ కవిత దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిఎచ్ రామకృష్ణ అధ్యక్షత వహించారు. తెలుగు, హిందీ ఇంగ్లీష్ మూడు విభాగాలుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉదేశించి కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కవితా దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని, మన తెలుగు సాహిత్యంలో కోకొల్లలుగా కవిత్వం కనిపిస్తుందని గురజాడ, శ్రీశ్రీ వంటి మహాకవులు మన తెలుగు నాట జన్మించారని తెలియజేశారు. విద్యార్థులు కవిత్వం చదవడంతో పాటు రాయడం కూడా అలవాటు చేసుకోవాలని కోరారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ వై.పద్మజ హిందీ కవితను చదివి వినిపించారు. అనంతరం హిందీ మరియు తెలుగు విభాగాలకు అధ్యక్షులైన డాక్టర్ ఎన్ వి రమణ మాట్లాడుతూ ప్రపంచమొక పద్మవ్యూహం అయితే కవిత్వం ఒక తీరని దాహం అని చెబు తూ హిందీలో ప్రముఖ కవుల యొక్క కవిత్వా న్ని చదివి వినిపించారు. అనంతరం ఆంగ్ల భాషాధ్యాపకురాలు డాక్టర్.ఎన్.లక్ష్మీ ఆంగ్లం లో కొన్ని కవితలు చదివి వినిపించారు. అలానే తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ ఎన్ సుజాత మాట్లాడుతూ కుక్కపిల్ల అగ్గిపుల్ల సబ్బుబిళ్ళ కాదేది కవితకనర్హం అనే శ్రీశ్రీ కవితను గుర్తు చేశారు. అనంతరం ఆంగ్లభాషధ్యాపకురాలు బేగం వర్డ్స్ వర్త్ రాసిన కవితను చదివి వినిపించారు.విద్యార్థులు ఆంగ్లం, హిందీ, తెలుగు భాషల్లో ప్రముఖ కవుల కవితలను చదివి వినిపించారు. అనంతరం ప్రిన్సిపల్ సాలువాతో సన్మానం చేసి కార్యక్రమం చివరి వరకు వీక్షించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. చివరిగా తెలుగు అధ్యాపకులు జి. సింహాచలం పాల్గొన్న విద్యార్థులకు, అధ్యాపక సిబ్బందికి ఓట్ ఆఫ్ థాంక్స్ తెలియజేశారు.

# వెల్ల, ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో అభివృద్ధి కమిటీ సమావేశం

**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలంలో గల వెల్ల,ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం వెల్ల ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ అంబటి భవాని ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అంబటి భవాని మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను గ్రామస్థాయిలో సక్రమంగా అమలు చేయాలని, హాస్పటల్లో నార్మల్ డెలివరీలు జరిగేటట్లు ప్రోత్సహించాలని తెలిపారు. పగలు ఉష్ణోగ్రతలు పెరుగుట వలన ఓఆర్ఎస్ పాకెట్స్, మంచినీరు అన్ని విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో అందుబాటులో ఉంచాలని తెలిపారు. అలానే వెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వీరబోయిన సూరిబాబు గ్రామ సర్పంచి వెల్ల,పిల్లి అచల రాజేశ్వరి బాలసుబ్రమణ్యం గ్రామ సర్పంచ్ తాడిపల్లి, డాక్టర్ వివి లక్ష్మీప్రసన్న, డాక్టర్ అలేఖ్య, ఎంపీడీవో ఆఫీస్ ఏ ఓ సుబ్రమణ్యం, సూపర్వైజర్లు కె.శ్రీనివాస్, జి.కమల్ శేషు, డి.రాజేశ్వరిలు పాల్గొన్నారు. ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమావేశంలో



కొత్తపల్లి అరుణ గ్రామ సర్పంచ్ ద్రాక్షారామలో మెండు చారిటబుల్ ఫౌండేషన్ వారి ద్వారా 14లక్షల వ్యయంతో ప్రత్యేక గదులు నిర్మాణం చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టేకుమూడి సుజాత సర్పంచ్ వేలంపాలం,డాక్టర్ ఎన్ ప్రశాంతి, డాక్టర్ టి సందీప్ నాయుడు,ఎంపీడీవో ఆఫీస్ ఏ ఓ సుబ్రమణ్యం, యు.వీరవేణి, సిహెచ్ఓ సూపర్వైజర్‌లు ఎన్. గంగాధరరావు, జి.వరలక్ష్మి పాల్గొన్నారు.

# కొత్తపేట నియోజకవర్గంలో చెక్కులు పంపిణీ

**- ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు**

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** వైద్యం ఖర్చుల నిమిత్తం నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి దరఖాస్తు చేసుకున్న పలువురికి వాడపాలెం కార్యాలయం వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చెక్కులు పంపిణీ చేశారు. వాకపూడి లక్ష్మి జ్యోతి, వద్దిపర్రు 39729/- రూపాయలు.రేలంగి శ్రీను, ఈతకోట-31218/- రూపాయలు కొప్పిశెట్టి యశ్వంత్ రాకేష్, కొమరాజులంక-20000/- రూపాయలు చోడే కోమలి సాయి ప్రసన్న, రావులపాలెం - 47045/- కొమ్మసత్తి పూర్ణ శంకర శివ, దేవరపల్లి-80611/- షేక్ మినాజ్ ఆరిఫుద్దీన్, రావులపాలెం-



37983/- సింహాద్రి ఆదిలక్ష్మి, పొడగట్లపల్లి-23920/-నామన పద్మావతి, దేవరపల్లి-55005/- సామంతకుర్తి అన్నపూర్ణ, మోడెకుర్రు-37028/-నక్కా సిద్ధార్థ, పలివెల-23400/- గుత్తుల వెంకటేష్,వానపల్లి -31500/-వల్లెపు కుమారి, ఖండ్రిగ -69800/-అవిడి నాగలక్ష్మి, అవిడి-100000/- భయ్యే రామకృష్ణ, కొత్తపేట -25000/-గరగ సీతా మహాలక్ష్మి, జొన్నాడ-40600/-దూలం శ్రీనివాస్ చెముడులంక -32841/-రూపాయల లబ్ది పొందినట్లు తెలిపారు. మొత్తం 695680/- రూపాయలు పేదలను ఆదుకునేందుకు తన ఆపన్న హస్తం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఎమ్మెల్యే సత్యానందరావు, లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేసారు.

## శ్రీ కనకదుర్గమ్మవారి ఆలయం కళ్యాణ మండపం అభివృద్ధి నిమిత్తం రూ.1 లక్ష విరాళం



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** అమ్మవారి సన్నిధిలోని కళ్యాణ మండపం అభివృద్ధి నిమిత్తం ఆలయ కమిటీకి విరాళం అందజేసిన వంటిపల్లి మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలోని కొత్త సెంటర్ జాతీయ రహదారి చెంతననున్న శ్రీ కనకదుర్గమ్మవారి ఆలయంలోని కళ్యాణ మండపం అభివృద్ధి నిమిత్తం కొత్తపేట నియోజకవర్గం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు. శ్రీ మురళీకృష్ణ రైస్ మిల్ సంస్థల అధినేత. సేవకుడు వంటిపల్లి పాపారావు శుక్రవారం నాడు కళ్యాణ మండపంలో రెండు ఏ.సిలు వేయుంచుట నిమిత్తం 1 లక్ష రూపాయలను విరాళంగా ఆలయ కమిటీ చైర్మన్ వెలుగట్ల రామకృష్ణకి కమిటీ సభ్యులకు అందజేశారు ఆలయ అభివృద్ధికి సహాయ సహాకారాలతో అందిస్తున్న సేవలను పాపారావును ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు

## ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**- ఎంపిడిఓ కృష్ణమోహన్**



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం ఎంపిడిఓ బి.కృష్ణమోహన్ పంచా యతీ కార్యదర్శులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ గ్రామ సచివాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే సామాన్య ప్రజలకు ఇబ్బందులు లేకుండా సిబ్బంది వారి పనులు చేసేలా చూడాలన్నారు. హౌస్ హెూల్డ్ ఇమేజ్ సర్వే 99.89 శాతం చేయడం పై అభినందించారు.ఈ దిగువ అంశాలు పై సమీక్ష జరిపి తగు సూచనలు ఇచ్చారు. వర్క్ ఫ్రం హెూం సర్వే పి జి ఆర్ ఎస్ ఫీడ్ బ్యాక్ సర్వే స్కూల్ సౌకర్యాల పరిసీలన త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం నిర్వహణ, పి 4 గ్రామ సభలు నిర్వహణ ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ఈఓ ఆర్ డి యు నాగేంద్ర కార్యదర్శులు సత్యనారాయణ, శంకర్ ప్రసాద్, ప్రసన్న, వీర బాబు కనకమ్మ పాల్గొన్నారు.

# ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద రథసారథి యూనియన్ నేతలు ధర్నా

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** శనివారం న్యూ డిల్లీ లో అల్ ఇండియా డ్రైవర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యం లో దేశ వ్యాప్తంగా వున్న డ్రైవర్స్ పడుతున్న ఇబ్బందులను అలాగే అత్యవసర, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న కుడా వాటిని చేరవేసే డ్రైవర్స్ కు మాత్రం కష్టానికి తగిన ఫలితం కానీ విలువ కానీ లేదు అని అలాగే డ్రైవర్స్ ప్రయాణం చేసే టైమ్ లో ఏదైనా యాక్సిడెంట్స్ జరిగితే ప్రభుత్వాలు కనీసం పట్టించుకునే పరిస్థితి లేదు అని దేశ మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేస్తూ. అలాగే దేశవ్యాప్తంగా వున్న డ్రైవర్స్ కు కేంద్ర ప్రభుత్వం డ్రైవర్ వెల్ఫేర్ బోర్డు, డ్రైవర్ కమీషన్ మరియు ప్రత్యేకంగా డ్రైవర్ దినోత్సవం కుడా ఏర్పాటు చేసి లైసెన్స్ ఆధారంగా చేసుకుని బ్రతికే డ్రైవర్ ప్రతీ ఒక్కరికి ప్రమాద బీమాపథకాన్ని కూడా ఏర్పాటు చేయాలి అనే నినాదం తో ఢిల్లీ లో జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జయహెూ రథసారథి వ్యవస్థాపక అధ్యక్షులు



వాసు యేలేటి, ఆధ్వర్యం లో డా. బీ.ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా నుంచి అమలాపురం రథసారథి యూనియన్ ప్రెసిడెంట్ వాసంశెట్టి సత్యానందం, సెక్రటరీ మంద దుర్గారావు, మెంబెర్ జంగా వెంకటేష్, కనకాల వేంకటేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి ఎద్దడిపై అధికారులతో సమీక్షించిన కలెక్టర్



**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రస్తుత రబీ సీజన్లో ఆయకట్టు చిట్ట చివరి భూముల వరకు సాగునీటి ఎద్దడి సమస్యలు ఉత్పన్నం కాకుండా సాగునీటి విని యోగాన్ని గరిష్టతరం చేస్తూ వారా బంది, క్రాస్ బండ్ల ఏర్పాటు ద్వారా సవ్యంగా నీరు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు శనివారం స్థానిక కలెక్టరేట్ నందు జలవనరులు డ్రైనేజీ వ్యవసాయ అధికా రులతో సమావేశం నిర్వ హించి సాగునీటి ఎద్దడి సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగు నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుం డా రెవెన్యూ వ్యవసాయ జల వనరుల శాఖలు కీలక పాత్ర పోషించాలన్నారు క్షేత్రస్థాయి ఏఈలు ఏవోలు సమన్వయంతో సాగునీటి విని యోగాన్ని గరిష్టతరం చేస్తూ వారా బందీ విధానం క్రాస్ బండ్లు వేసి ఆయిల్ ఇంజ న్లతో సాగునీటి సరఫరా చేస్తూ సాగు నీటి ఎద్దడి సమస్యలను అధిగమించాలన్నారు. రబీ సీజన్లో ఏప్రిల్ 15 వరకు సాగునీటి సరఫరా పట్ల అప్రమత్తంగా ఉంటూ పంటలను కాపాడుకునే దిశగా రైతాంగానికి తోడ్పా టును అందించాలన్నారు. త్వరలో సీజన్ ముగుస్తుండటంతో కాలువల ఆయకట్టు చివరి రైతులకు సాగు నీరందించేందుకు వాటర్ మేనేజ్మెంట్ చేసుకోవాలని ఆదేశించారు.రెవెన్యూ, ఇరిగేషన్ సమన్వయం చేసుకుంటూ వారాబంది పగడ్బందీగా నిర్వహిస్తూ ఆఖరి ఎకరం వరకు నీరు అందించాలని అధికారులను ఆదేశించారు ఆర్డీవోలు తమ పరిధిలోని మండలాల వారిగా నీటి ఎద్దడి గ్రామాలు విస్తీ ర్ణాలు



వారిగా నివేదిక రూపొందించి సాగు నీరు సమృద్ధిగా అందేలా వారానికి రెండు పర్యాయాలు పర్యవేక్షించాలని సూచించారు లేనిపక్షంలో పంట దిగుబడులు తగ్గిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. రాజోలు మండలంలో సుమారు 70 ఎకరాలు, అమలాపురం మండలంలో 96 ఎకరాలు, ఉప్పలగుప్తం మండలంలో 100 ఎకరాలు, అల్లవరంలో 80 ఎకరాలు, మామిడి కుదు రులో 100 ఎకరాలు, అం బాజీపేట చివరి ఆయకట్టులో 100 ఎకరాలకు నీటి ఎద్దడి సమస్య ఉన్నట్లు ఆయన తెలిపారు. వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సాగు నీటిని తప్పనిసరిగా సరఫరా చేయా లని ఆదేశించారు. ఈ సమావే శంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి, ఆర్డీవోలు దేవర కొండ అఖిల, కె మాధవి పి శ్రీకర్ జల వనరులు వ్యవసాయ శాఖ డ్రైనేజీ విభాగం ఇంజ నీర్లు తదితరులు పాల్గొన్నారు.

## విలేకరి వెంకటేశ్వరరావుకు అశ్రు నివాళులు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట నియోజకవర్గంలో కొత్తపేట, రావులపాలెం మండలాల్లో సుధీర్ఘ కాలం పాటు జర్నలిస్టుగా పని చేసే పలువురికి మార్గదర్శకంగా నిలిచిన చింతం వెంకటేశ్వరరావు మృతి పాత్రికేయ మిత్రులకు తీరని లోటు మూడు దశాబ్దాల పాటు ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలలో విలేకరిగా వెంకటేశ్వర రావు విశిష్ట సేవలు వార్తా రూపంలో అందించారు. సమాజ సేవలో భాగయ్యారు.కొత్తపేట సమితి మాజీ అధ్యక్షులు చింతం వెంకట రామయ్య రెండో కుమారులైన వెంకటేశ్వరరావు (మందపల్లి మాజీ సర్పంచ్ చింతం కృష్ణ సోదరుడు) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం హైదరాబాద్లో వారి కుమార్తె నివాసంలో మృతి చెందారు. ఆయన మరణ వార్త భాధ కలిగించింది. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని ముత్యాల బాబ్జి పూర్వపు జర్నలిస్టు జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి తెలియజేశారు.

## హజ్ యాత్రీకులకు ఎంబార్ కేషన్ వసతి కల్పించాలి

**- టీడీపీ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మౌలానా**



మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : హజ్ యాత్రకు వెళ్లే యాత్రీకుల కోసం గన్నవరం విమానాశ్రయంలో ఎంబార్ కేషన్ (ప్రత్యేక హజ్ శిబిరాలు) ఏర్పాటు చేయాలని టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మౌలా నా కోరారు. శనివారం పట్టణంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ హజ్ యాత్రికులు హజ్ యాత్ర చేయ డానికి విజయవాడ నుండి సౌకర్యంగా ఉంటుందన్నారు. మన రాష్ట్రం నుండి వెళ్ళే వారికి ఎంబార్ కేషన్ వసతిని తీసివేయడం ముస్లింలకు అన్యాయం చేసినట్లేనని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్రం ప్రభుత్వం, మన రాష్ట్రానికి చెందిన పౌర విమాన సహాయశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించి ఎంబార్ కేషన్ వసతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కేంద్రం పునరాలోచన చేయాలన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా చేపట్టిన వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



## అనారోగ్యంతో వి.ఆర్.ఏ మృతి

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మండలం వెంటూరు గ్రామ రెవెన్యూ సహాయకులుగా పని చేస్తున్న రామదాసు దుర్గారావు గత వారం రోజులు నుండి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి 11గంటలకు మరణించియున్నారని తెలిసి శనివారం ఉదయం ఆయన కుటుంబాన్ని తహసీల్దార్ ఐ పి శెట్టి, వీఆర్వోలు గోపాలకృష్ణ, శ్రీలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ పరామ ర్శించి 10,000 రూపాయల నగదు సాయాన్ని అందించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్. వేణుగోపాల్ దొర, మండల రెవెన్యూ అధికారులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## మాకొద్దు బాబోయ్ నివాసాల మధ్య మద్యం షాపు

### రోడ్డెక్కిన మహిళా లోకం

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** జనవాసాల మధ్య మద్యం షాప్ వద్దంటు మహిళలు ఆందోళనకు దిగారు. నివాస ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే ఊరుకునేది లేదని స్థానిక మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండపేటలో సప్తగిరి థియేటర్ వద్ద మద్యం షాప్ ఏర్పాటును వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో మెదటిరోజు శనివారం నిరాహార దీక్ష చేపట్టారు. మద్యం షాపు వద్దంటూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. మహిళలు మాట్లాడుతూ ఇక్కడ ఏర్పాటు చేస్తే 28,29,30 వార్డుల్లో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇక్కడ మద్యం షాపు ఏర్పాటు మానుకోవాలన్నారు. తమ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు.





### అయోడిన్ లోపం వల్ల పిల్లలకు వచ్చే

## అనారోగ్యాలపై అవగాహన

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట ఎస్ ఎస్‌వివి మున్సిపల్ హైస్కూల్ నందు మరియు టీడో అపార్ట్మెంట్లు నందు ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఢిల్లీ వారిచే అయోడిన్ లోపం వల్ల పిల్లలకు ఎటువంటి అనారోగ్యానికి గురి కాకుండా పోషణ మేళ. కోనసీమ జిల్లా కోఆర్డినేటర్ కే.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాని ఉద్దేశించి స్కూల్ హెచ్ ఎం లత మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆహార విషయంలో శ్రద్ధ తీసుకోవాలి దానికి సంబంధించి మా స్కూల్లో ఈ పోషణ మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పిల్లలు ఎటువంటి ఆహారాన్ని తీసుకుంటే వారి ఎదుగుదలకు ఆరోగ్యానికి ఉపయోగపడుతుందో ప్రతి ఒక్క స్టాల్ నందు పిల్లలకి వివరించే విధానం చాలా బాగుందని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఐ జి డి వారినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో నమోదు ప్రక్రియ, (హైటు,వెయిట్),ఆరోగ్యకరమైన వంట పద్ధతులు, మీ ఆహారాన్ని తెలుసుకోండి, పౌష్టికాహారం, విషయాలపై అవగాహన కల్పించి, రింగ్ గేమ్, క్విజ్, ఏ పోషకాలు దేని నుండి లభిస్తాయి దాని గురించి అవగాహన కల్పించి గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, మరియు ఐ జి డి సిబ్బంది లావణ్య, దివ్య, సునీత, కళ్యాణి, సుబ్బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.



## పోషకాహారమే కాదు... విద్యను మెరుగుపరచడమూ లక్ష్యమే..

**- శంఖవరం ఐసిడిఎస్లో ముగిసిన మూడు రోజుల శిక్షణ - శిక్షణార్థులకు యోగ్యతా పత్రాల బహుకరణ**

**- అమరావతి శిక్షణలో నుంచే పర్యవేక్షించిన సిడిపిఓ**



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భారతదేశంలోని పేద పిల్లలకు, పేద మహిళలు, బాల బాలికలకు, గర్భవతులు, బాదింతలకు (సంపూర్ణ) పుష్టికరమైన ఆహారం అందటం లేదని, వారికి పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశంతో భారత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆంగన్వాడీ కేంద్రాల వ్యవస్థను కేవలం పోషకాహార కేంద్రాలుగా మార్చడమే కాకుండా మెరుగైన సంపూర్ణ పూర్వ ప్రాథమిక విద్యను అందించే కేంద్రాలుగా కూడా మార్చే లక్ష్యంతో పోషన్ భీ - పడాయి భీ శక్తివంతమైన పథకాన్ని అమలు చేస్తోందని శంఖవరం మండల ఐసిడిఎస్ విస్తరణ అధికారులు వింజమూరి అరుణశ్రీ, బి.వెంకట రజని పేర్కొన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఆధ్వర్యంలో మండలంలోని 47 మంది అంగన్వాడీ కార్యకర్తలకు మండల విద్యాశాఖ కార్యాలయ భవనంలోని మండల వనరుల కేంద్రంలో గురువారం నుంచి వరుసగా మూడు రోజుల పాటు శిక్షణను నిర్వహించారు. మిషన్ పోషన్ 2.0 సాక్ష్యం అంగన్వాడీలో భాగంగా ఈసిసిఈ నవ చేతన (0 నుండి 3 సంవత్సరాలు వరకు), ఆదర్శశీల (మూడు నుండి ఆరు సంవత్సరాల వరకు ) పిల్లలకు బోధించే విధానంలో అంగన్వాడీలో విద్య నాణ్యతను మెరుగుపరిచే




విధంగా ఈ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు. ఐసిడిఎస్ శంఖవరం సెక్టార్ విస్తరణాధికారిణి వింజమూరి అరుణశ్రీ, కత్తిపూడి సెక్టార్ విస్తరణాధికారిణి, బి.వెంకట రజని శిక్షణ అధికారులుగా పలు అంశాలను అంగన్వాడీ కార్యకర్తలకు వివరించారు. భారతదేశ జనాభాలో 67.7 శాతం ఉన్న మహిళలు, పిల్లల సురక్షితమైన, భద్రమైన వాతావరణంలో వారి సాధికారత, సానుకూల అభివృద్ధిని సాధించడం కోసం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ విమెన్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీసెస్, ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్, ఉజ్వల యోజన, కౌమార బాలికల జాతీయ కార్యక్రమం, బాలికా సమృద్ధి యోజన, కిషోరి శక్తి యోజన, బేటీ బచావో బేటీ పఢావో పథకం, సుకన్య సమృద్ధి యోజన, స్వధార్, సాక్ష్యం, మిషన్ శక్తి తదితర పథకాలకు తోడుగా ఈ పోషణ్ భీ, పఢాయి భీ' శక్తివంతమైన పథకాన్ని కూడా అమలు చేస్తోందని, దీనిని మహిళలు, పిల్లలకు ప్రయోజనకరంగా అక్కరకు వచ్చే విధంగా విజయవంతంగా నిర్వహించాల్సిన గురుతర బాధ్యత మన ఐసిడిఎస్ వ్యవస్థ సిబ్బందిపైనే ఉందని శిక్షకులు వివరించారు. పోషణ్ భీ పఢాయ్ భీ పథకం ప్రతిష్టాత్మకమైన వినూత్నమైన కార్యక్రమమని, దీని లక్ష్యం అంగన్‌వాడీ కేంద్రాలను బాల్య సంరక్షణ, విద్య కోసం అత్యుత్తమ కేంద్రాలుగా మార్చడం, భారతదేశం ప్రీస్కూల్ విద్యను సార్వత్రికీకరించడం, అభ్యాస ఫలితాలను మెరుగు పరచడం, పోషకాహార లోపాన్ని తగ్గించడం, మానవ మూల ధనాన్ని పెంచడం వంటి లక్ష్యాలను సాధించడంలో ఈ పథకం సహాయ పడుతుందని శిక్షకులు బోధించారు. 0-6 సంవత్సరాల వయస్సు గల పిల్లల సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించడానికి విద్యను పోషకాహారంతో అనుసంధానించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. పోషకాహార సంరక్షణ ప్రాముఖ్యతను, పిల్లల శారీరక, మానసిక అభివృద్ధిలో సమతుల్యతను కాపాడు కోవడాన్ని విడమర్చి చెప్పారు. ఈ 'పోషన్ భీ, పఢై భీ' పథకం అమలు చొరవపై వీడియోలను ప్రదర్శించారు. శిక్షణార్థుల గ్రాహక శక్తిని, వారు ఎంత వరకూ ఈ శిక్షణలో నేర్చుకున్నారో పరిశీలించేందుకు అంతర్జాల పరీక్షలను నిర్వహించారు. శిక్షణ పొందిన అంగన్వాడీ కార్యకర్తలు అందరికీ యోగ్యతా పత్రాలను బహుకరించారు. తాను అమరావతిలో శిక్షణ తరగతుల్లో పాల్గొన్న శంఖవరం, రౌతులపూడి మండలాల ఐసిడిఎస్ సిడిపీఓ తేపర్తి దేవీరత్న పద్మావతి ఈ మూడు రోజుల శిక్షణా కార్యక్రమాలను కూడా ఎప్పటి కప్పుడు చరవాణీ ద్వారా పరోక్ష పర్యవేక్షణ చేసారు.

## కోనసీమ తిరుపతి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి పోటెత్తిన జనం

### శనివారం ఆదాయ వివరాలు




**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** శనివారంశ్రీ స్వామి వారి సన్నిధిలో ఆదాయ వివరములు ప్రత్యేక దర్శనం (50/-) టిక్కెట్లు 17278 విశిష్ట దర్శనం (200/-) టిక్కెట్లు 6527 వేదాసిర్వచనం (1,116/-) టిక్కెట్లు 1502 సుప్రభాతం దర్శనం టికెట్లు 50 తులాభారం టిక్కెట్లు 6 కళ్యాణ కట్ట టిక్కెట్లు 507 లడ్డు ప్రసాదం విక్రయిం 40740 పులిహోర ప్రసాదం విక్రయిం 20653 నిత్య అన్నదాన కార్యక్రమం నిమిత్తం 1,45,341/- లు శాశ్వత అన్నదాన కార్యక్రమం నిమిత్తం 83,428/- లు ఇతర విరాళం ద్వారా 2,930/- లు లడ్డూ కవర్లు విక్రయిం ద్వారా 3,595/-శ్రీ స్వామి వారి ప్రత్యేక దర్శనం ద్వారా వచ్చిన రుసుము 8,63,900/- లు స్వామి వారి విశిష్ట దర్శనం ద్వారా వచ్చిన రుసుము 13,05,400/- లు వేదాసిర్వచనం ద్వారా వచ్చిన రుసుము 16,76,232/- లు తులాభారం టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 300/- కళ్యాణ కట్ట టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 20,820/- సుప్రభాత టిక్కెట్లు విక్రయం ద్వారా వచ్చిన రుసుము 20,000/- లడ్డు ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము 6,11,100/- పులిహోర ప్రసాదం విక్రయం ద్వారా



వచ్చిన రుసుము 2,06,530/-ఆన్లైన్ ద్వారా ఆదాయం 1,57,048/-మొత్తం రుసుము రూ: 50,96,624/-ఆదాయం వచ్చిందని డిప్యూటీ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి తెలియజేశారు.

## వెంకన్ననాయుడు రాజీనామాతో దివ్యాంగులు ఆవేదన

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులుగా ఉన్న ఒంటెద్దు వెంకన్న నాయుడు అధ్యక్ష పదవికి రాజీనామాతో దివ్యాంగుల మనసులలో ఆందోళన నెలకొంది. జిల్లాలో దివ్యాంగులకు ఏ సమస్య తలెత్తిన నేను ఉన్నానంటూ ధైర్యాన్ని ఇచ్చి సమస్య పరిష్కారం అయ్యేవరకు వెన్నంటి ఉండి భరోసా ఇచ్చే గౌరవ అధ్యక్షులు వెంకన్న నాయుడు పదవికి రాజీనామా చేయడం అందర్నీ ఆశ్చర్యం కలిగించింది. సుమారు



ఐదు సంవత్సరాల నుండి ఈ గౌరవ అధ్యక్ష పదవిలో కొనసాగుతూ దివ్యాంగులందరికీ అండదండలుగా ఉంటూ వారి సంక్షేమ అభివృద్ధికి ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా వెంకన్న నాయుడు కృషి చేశారని కువైట్ ఎన్నారై గ్రూప్ అధ్యక్షులు మోకా సువర్ణ రాజు, డా. బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా దివ్యాంగుల



సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగవరపు పరశురాముడు అన్నారు. పదవికి మాత్రమే రాజీనామా చేశాను కానీ దివ్యాంగులకు సేవ చేసేందుకు మాత్రం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని వెంకయ్య నాయుడు తెలిపారని సంక్షేమ సంఘం అధ్యక్షులు పరశురాముడు తెలిపారు. ఖండంతరాలు దాటి జీవనోపాధి కోసం విదేశాలకు వెళ్లిన సొంత ప్రాంతంలో పలు సేవా కార్యక్రమాలు చేసేందుకు ప్రోత్సాహాన్ని ఇచ్చిన వెంకన్న నాయుడు గౌరవ అధ్యక్ష పదవికి రాజీనామా చేయడం చాలా మనస్సు క్షోభ గురిచేస్తుందని కువైట్ ఎన్నారై గ్రూప్ అధ్యక్షులు, సభ్యులు అందరూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఒక చిన్న ఫోన్ కాల్ చేస్తే చాలు దివ్యాంగులకు నేనున్నానంటూ ముందుకు వెళ్లి వారికి సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందే వరకు అలాగే తన ఆర్థిక సహాయాన్ని అందించి, ప్రభుత్వం నుండి అందే అన్ని సదుపాయాలను అందే వరకు వెంకన్న నాయుడు పోరాడేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో సాధనాల విఘ్నేశ్వర రావు, బొంతు శ్రీనివాస్, నెల్లి వెంకట్, పెనుమాల నాగరాజు, కోసనాటి సుబ్రహ్మణ్యం, కొప్పాడి నాగరాజు, నిమ్మకాయల సురేష్, సుంకర రాజు, దివ్యాంగుల సంఘాల సభ్యులందరూ పాల్గొన్నారు.

## అమలాపురంలో ఎంపీ గంటి హరీష్ మాధుర్ జన్మదిన వేడుకలు

**తాళ్ళరేవు, విశ్వంవాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో దివంగత మాజీ లోక్ సభ స్పీకర్ కుమారుడు అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ కుమార్ జన్మదిన వేడుకలు అమలాపురంలో కార్యకర్తల నడుమ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి వేలాదిమంది కార్యకర్తలు ఎంపీ గంటిహరీష్ మాధుర్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తాళ్ళరేవు మండలం నుండి ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు కార్యకర్తలు అధిక సంఖ్యలో వెళ్లి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన పార్టీ శ్రేణులు పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు గంటి హరీష్ మాధుర్ టీమ్ ద్వారా ప్రేమ విందును ఏర్పాటు చేసి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ కృతజ్ఞతలు ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమానికి తాళ్ళరేవు మండలం నుండి అమలాపురం పార్లమెంట్ మరియు ముమ్మిడివరం నియోజకవర్గ తాళ్ళరేవు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మరియు తెలుగుదేశం



పార్టీ నాయకులు జక్కల ప్రసాద్ బాబు, సాధనాల వెంకట శివ రామకృష్ణ, పోతుల విజయ భాస్కర్, వడ్లమూరి సతీష్ ,వూడా వెంకట రామకృష్ణ, జని పల్లి ఈశ్వరరావు, రేవు గోవ రాజు, బదుగు అనిల్ కుమార్, దోనం దుర్గారావు దున్నా మురళి కార్తీక్, సాధనాల ప్రిన్స్ బాబు, సాధనాల పుల్లయ్య, సాధనాల ప్రసాద్, జని పల్లి కిషోర్, ధూళిపూడి వెంకట రమణ (బాబి), పి మల్లవరం తెలుగుదేశం పార్టీ నాయకులు, పోలే కుర్రు పంచాయతీ నుండి జై భీమ్ పేట గ్రామంలో నుండి, మరియు ముమ్మిడివరం నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని హరీష్ మాదుర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** మండల పరిధిలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా అభాగ్యులకు అన్నదానం అనే కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ ద్వారా అన్నదానం చేస్తున్నారు. నేపథ్యంలో శనివారం నాటికి అభాగ్యులకు అన్నదానం బ్రహ్మర్పన్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న అభాగ్యులకు అన్నదానం కార్యక్రమం ప్రారంభించి శనివారంకు 812 రోజులు అయిందని, ఇన్ని రోజులు నిరంతరాయంగా అన్నదానం జరిగించడం అసాధ్యమైనప్పటికీ దాతల ద్వారా ఈ కార్యక్రమం లయన్స్ క్లబ్ సభ్యులు నిర్వహిస్తున్నారు. లయన్స్ క్లబ్ సేవలను గురించి




తెలుసుకున్న స్థానికులు లయన్స్ క్లబ్ సభ్యులను అన్నదానం గురించి తెలుసుకుని స్థానికులు అభినందనలు తెలియజేసి, సేవ భావాలు కలిగిన వ్యక్తులు ఇటువంటి కార్యక్రమాలు చేయడానికి ముందుకు వస్తారని అన్నారు. ప్రతి ఒక్కరూ సమాజంలో బాధ్యత కలిగి సేవా దృక్పథంతో దాతలుగా నిలవాలని పలువురు కోరారు. ఇన్ని రోజులుగా నిర్వహిస్తున్న అభాగ్యులకు అన్నదానం కార్యక్రమం గురించి తెలుసుకుని లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు వలె సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని పలువురు లయన్స్ క్లబ్ సేవలను ఉద్దేశించి అభిప్రాయ పడ్డారు.



## వీరభద్రరావు కుటుంబానికి దాతలు ఆర్థిక సహాయం

రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్: దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో అసాధారణ వ్యక్తి ఇంటిపై కప్పు పడిపోయి ఆర్థిక ఇబ్బందులలో ఉన్నటువంటి రాజమండ్రి పట్టణంలోని బుచ్చంపేట గ్రామానికి చెందిన గున్నంపల్లి వీరభద్రరావు కుటుంబానికి దాతల సహకారం తో 5,600 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ టీం సభ్యులు ప్రత్తిపాటి అబెద్నెగో, అనపర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.



## మహాసేన రాజేష్ కుటుంబానికి పలివెల పరామర్శ

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** మహాసేన రాజేష్ తండ్రి సరిపెల్ల సాధు సుందర్ సింగ్ మృతి పట్ల సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు సంతాపం తెలియజేశారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఉత్తర కంచి గ్రామంలో శనివారం మహాసేన రాజేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఇటీవల సరిపెల్ల సాధు సుందర్ సింగ్ అనారోగ్యంతో కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలివెల వీరబాబు రాజేష్ ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా, వీరబాబు మాట్లాడుతూ, సరిపెల్ల సాధు సుందర్ సింగ్ ఒక మంచి వ్యక్తని ఆయన మరణం బాధాకరమని ఈ దుఃఖ సమయంలో మహాసేన రాజేష్ కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని అన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY


# ఎస్సీ ఉపకులాలకు సమన్యాయం కోసమే ఎస్సీ వర్గీకరణ



- మాట నిలబెట్టుకుంటున్నా కూటమి ప్రభుత్వం
- 30 ఏళ్ల పోరాట నిరీక్షణ ఫలించిన వేళ
- ప్రస్తుతం 2011జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రం యూనిట్‌గా వర్గీకరణ
- 2026 జనాభా గణన తర్వాత జిల్లా యూనిట్‌గా వర్గీకరణ అమలు
- అంటరానితనంపై జస్టిస్ పున్నయ్య కమిషన్
- 2014-2019 మధ్య కాలంలో జి. వో నెంబర్ 25 అమలు
- గత ప్రభుత్వంలో దళితులకు అన్యాయం
- దళితరత్న యార్లగడ్డ శేఖర్ తెలిపారు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణపై ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ను నిలబెట్టుకున్నా ఏ పి సిఎం నారా చంద్రబాబునాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, లోకేష్ బాబుకు, గోరంట్ల బుచ్చయ్యచౌదరికి ధన్యవాదములు, కృతజ్ఞతలు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, దళితరత్న యార్లగడ్డ శేఖర్ తెలిపారు. ఎస్సీ ఉపకులాల్లో సమన్యాయం కోసం సుప్రీంకోర్టు తీర్పు మేరకు వర్గీకరణ చేశారని యార్లగడ్డ అన్నారు. 1995 లో మొదట ముఖ్య మంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు సుధీర్ఘ కాలం పాటు సాగిన వర్గీకరణ అంశం మళ్లీ చంద్రబాబు హయాంలోనే సాకారం చేయడం సంతృప్తిని ఇచ్చిందని అన్నారు. మాదిగ జాతి తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు కు రుణపడి ఉన్నారని పేర్కొన్నారు. 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన రాష్ట్రం యూనిట్ గా అమలు చేయాలని నిర్ణయించారని వివరించారు. 2026 జనాభా గణన తర్వాత వర్గీకరణను జిల్లా యూనిట్‌గా అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తారని అన్నారు. బడుగు, బలహీన వర్గాలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా పైకి తీసుకువచ్చేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. బుడగ జంగాలను కూడా ఎస్సీల్లో చేర్చాలని అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని కేంద్రానికి పంపుతామని సీఎం చంద్రబాబు హామీ ఇవ్వడం అభినందనీయమని అన్నారు. మాదిగ దండోరా( ఎమ్మార్పీఎస్ ) పేరుతో మందకృష్ణ 30సం.రాలు పోరాట పటిమ ఫలితమే ఏ బి. సి.డి వర్గీకరణ అని కొనియాడారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా అసమానతలు ఉండటం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ కొందరు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని వివరించారు. మాదిగలకు అన్యాయం జరిగిందని, మాదిగ పేరు చెప్పేందుకు కూడా కొందరు వెనకాడుతున్నారనే ఉద్దేశంతో మాదిగ దండోరా అనే ఆర్గనైజేషన్ పెట్టి మందకృష్ణ పెద్ద ఉద్యమం చేశారని తెలిపారు. 10.09.1996లో జస్టిస్ రామచంద్రరావు కమిషన్ వేశారని, ఈ కమిషన్ రాష్ట్రమంతా తిరిగి అధ్యయనం చేసి 28.05.1997న నివేదిక ఇచ్చిందని అన్నారు. సమాజంలో అసమానతలు తొలగి, పేదరికం లేని సమాజం లక్ష్యంగా 1997, జూన్ 6న ఎస్సీ రిజర్వేషన్లను ఏ,బీ,సీ,డీలుగా వర్గీకరిస్తూ ఉత్వర్తులు ఇచ్చారని తెలిపారు. నవంబర్ 30, 1999న నాటి రాష్ట్రపతి కేఆర్ నారాయణన్ ఆమోదంతో వర్గీకరణ అమల్లోకి వచ్చిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మాదిగలు, ఉప కులాలకు 22 వేలకు పైగా ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. అయితే వర్గీకరణ అంశం కోర్టుకు వెళ్లడంతో వర్గీకరణ చేసే అధికారం ఒక్క పార్లమెంటుకే ఉందని 2004, నవంబర్ 5న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని అన్నారు. ఈ క్రమంలో నాటి కేంద్ర ప్రభుత్వం వేసిన ఉషా మెహ్రా కమిషన్ వర్గీకరణ అమలైన 2000–2004 మధ్య మంచి ఫలితాలు వచ్చాయని స్పష్టమైందని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణకు అనుకూలంగా గతేడాది ఆగస్టు 1 న సుప్రీంకోర్ట్ తీర్పు ఇచ్చిందని తెలిపారు. జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం తీర్పును వెలువరించిందని పేర్కొన్నారు. సామాజిక న్యాయం కోసం చంద్రబాబు,లోకేష్ , బుచ్చయ్య చౌదరి చేసిన ఆలోచన సబబు అని అత్యున్నత న్యాయస్థానం తీర్పు ద్వారా స్పష్టమైందని అన్నారు.

**మిశ్రా నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ :**

ఎస్సీ వర్గీకరణపై 15.11.2024 లో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాతో ఏక సభ్య కమిషన్ వేశారని చెప్పారు. 13 ఉమ్మడి జిల్లాల్లో తిరిగి ప్రజల అభిప్రాయాలు తీసుకున్నారని వివరించారు. 10.03.2025న సమగ్ర నివేదిక ప్రకారం 59 ఉపకులాలను 3 కేటగిరీలుగా విభజించి రిజర్వేషన్లు కేటాయించారని తెలిపారు.

గ్రూప్ 1అత్యంత వెనుకబడిన సామాజిక వర్గం,
– గ్రూప్ 2 వెనుకబడిన వర్గం,
–గ్రూప్ 3 సాపేక్షంగా తక్కువ వెనుకబడిందన వర్గాల గా విభజించారని తెలిపారు.

1. గ్రూప్ 1 అత్యంత వెనుకబడిన కేటగిరి –రెల్లి ఉప కులాలకు –1.0 శాతం ,2. గ్రూప్ 2 వెనుకబడిన కేటగిరీ –మాదిగ ఉపకులాలకు – 6.5 శాతం, 3.గ్రూప్ 3 సాపేక్షంగా వెనుకబడిన కేటగిరి –మాల ఉప కులాలకు – 7.5 శాతం నిర్ణయించినట్లు తెలిపారు. రోస్టర్ విధానం ప్రకారం మొదట 100 పోస్టులు వస్తే 8 పోస్టులు మాల సామాజిక వర్గానికి వస్తాయన్నారు . మాదిగ సామాజిక వర్గానికి 6 శాతం, రెల్లి సామాజిక వర్గానికి 1 శాతం వస్తాయని పేర్కొన్నారు. మూడు కలిపితే 15 శాతమవుతుందని వివరించారు. 200 పోస్టులు వస్తే మాల సామాజికి వర్గానికి 15 , మాదిగ సామాజిక వర్గానికి 13 , రెల్లికి 2 పర్సంటేజ్ వస్తుందని అన్నారు. తద్వారా రోస్టర్‌లో అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు.

**గత ప్రభుత్వంలో దళితులకు అన్యాయం**

గత ప్రభుత్వం ఐదేళ్లలో దళిత, వెనుకబడిన కులాలకు ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదని విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వం ఎస్సీల కోసం రూ.804 కోట్ల బెట్‌లేతో రూ.240 కోట్ల ప్రభుత్వ గ్రాంట్ తో ఆదుకుందని వివరించారు. ఎస్సీ, ఎస్టీలకు 2014 –19 మధ్య సబ్ ప్లాన్ నిధులు అందించారని అన్నారు. మాల, మాదిగ సామాజిక వర్గాలకు జనాభా దామాషా ప్రకారం ఆర్థిక వనరులు కేటాయించారని పేర్కొన్నారు. పేదరికం లేని సమాజమే చంద్రబాబు లక్ష్యంతో రాష్ట్రంలో పేదరికం ఉండకూడదనే సదుద్దేశంతో పనిచేస్తున్న ప్రధాని మోదీ,ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరిలు కృషి చేస్తున్నారని యార్లగడ్డ శేఖర్ కొనియాడారు.

# వ్యవసాయానికి అనుగుణంగా సాంకేతికత

- 3ఎఫ్ ఆయిల్ పామ్ చెట్ల లెక్కింపు, ఫ్రెష్ ఫ్రూట్ బంచ్ అంచనా
- ఆరోగ్య పర్యవేక్షణ కోసం డ్రోన్‌ల వినియోగం
- ఖచ్చితమైన జిపిఎస్ కవరేజ్‌తో 1150 హెక్టార్లలో సర్వే
- భారతదేశం అంతటా సర్వే విస్తరించాలని లక్ష్యం
- 3ఎఫ్ ఆయిల్ పామ్ ప్రైవేట్ లి. వ్యవసాయ విభాగాధిపతి కిలారి శ్రీనివాసరావు



**పశ్చిమగోదావరి జిల్లా, విశ్వం వాయిస్ న్యూస్:** 3ఎఫ్ ఆయిల్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్, భారతదేశంలో ఆయిల్ పామ్ అభివృద్ధిని ఆధునీకరించే దిశగా ఒక ప్రధాన దశను సూచిస్తూ ఆంధ్రప్రదేశ్లోని పశ్చిమ గోదావరి జిల్లాలోని అయ్యవరం గ్రామంలో ఆయిల్ పామ్ తోటల పైలెట్ డ్రోన్ సర్వేను విజయవంతంగా నిర్వహించింది. గత మూడు రోజుల్లో, 530 మంది రైతుల యాజమాన్యంలో 800 ప్లాట్లను ఈ సర్వే పూర్తి చేసింది, సుమారు 1150 హెక్టార్ల భూమిని ఖచ్చితమైన జీపీఎస్ కవరేజీతో మ్యాప్ చేసింది. ఈ సర్వే తోటల ఆరోగ్య పర్యవేక్షణ, తెగుళ్ళు, పోషక లోపాలను ముందుగానే గుర్తించడానికి వీలుగా చెట్ల ఖచ్చితమైన లెక్కింపు, ఫ్రెష్ ఫ్రూట్ బంచ్ (ఎఫ్ ఎఫ్ బి) అంచనాపై దృష్టి సారించింది. అత్యాధునిక డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా, 3ఎఫ్ ఆయిల్ పామ్ దిగుబడిని ఆప్టిమైజ్ చేయ డానికి, తోటల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి నిజ–సమయ, డేటా ఆధారిత అంతర్దృష్టులతో రైతులకు సాధికారత కల్పిస్తోంది. 'ఈ చొరవ తెలివిగా, మరింత సమర్థవంతమైన వ్యవసాయం కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసు కోవడంలో మా నిబద్ధత ప్రదర్శిస్తుంది. ఈ ప్రయో గాత్మక ప్రాజెక్ట్ విజయంతో, 30,000 హెక్టార్లు, 14,000 మంది రైతులు, 21,000 ప్లాట్లు, అధునాతన వ్యవసాయ పరిష్కారాలతో రైతులకు మద్దతు ఇచ్చే డ్రోన్ ఆధారిత సర్వేలను భారతదేశం అంతటా విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం' "అని 3ఎఫ్ ఆయిల్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవసాయ విభాగం అధిపతి కిలారి శ్రీనివాసరావు తెలిపారు. దాని దీర్ఘకాలిక దార్శనికతలో భాగంగా, 3ఎఫ్ ఆయిల్ పామ్ ఈ చొరవను దేశవ్యాప్తంగా విస్తరించాలని యోచి స్తోందని తెలిపారు. ఖచ్చి తమైన వ్యవసాయ పద్ధతుల నుండి ఎక్కువ మంది రైతులు ప్రయోజనం పొందేలా చేస్తుందన్నారు. సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులలో సాంకేతిక పరిజ్ఞానంతో నడిచే అంతర్దృష్టులను ఏకీకృతం చేయడం ద్వారా, కంపెనీ తాటి నూనె రంగాన్ని విప్లవాత్మకంగా మార్చడానికి, భారతదేశ వ్యవసాయ వృద్ధికి దోహదం చేయడానికి సిద్ధంగా ఉందని ఆయన వివరించారు.

## వీరాంజనేయ ఆటోస్టాండ్ వద్ద

# చలివేంద్రం ప్రారంభం

**- ఆటోకార్మికులకు అండగా ఉంటామన్న జక్కంపూడి రాజా**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక వై–జంక్షన్ శ్రీవీరాంజనేయ ఆటోస్టాండ్ వద్ద వైఎస్ఆర్ టియుసి జిల్లా మాజీ అధ్యక్షుడు అడపా వెంకట రమణ (గెడ్డం రమణ),వైసిపి యువ నాయకుడు అడపా అనిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రయాణికులు, వాహనచోదకులకు చల్లని మజ్జిగ పంపిణీ చేసారు. జక్కంపూడి రాజా మాట్లాడుతూ ప్రతీ ఏటా ఆటో కార్మికులు ఇక్కడ చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రతీరోజు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఆటోడ్రైవర్లు కష్టపడుతూ తమకు ఉన్న దానితోనే ప్రజాసేవ చేయాలనే సంకల్పాన్ని రాజా ప్రశంసించారు. తన తండ్రి,మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు హయాం నుంచి కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ ఏ సమస్య వచ్చినా భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. ఎప్పుడైనా ఏ ఆటోడ్రైవర్‌కు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకుని వస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. వీరాంనేయ ఆటోస్టాండ్ చేపట్టిన ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసా గాలని ఆకాంక్షించారు. ఇదే సమయంలో శ్రీ వీరాంజనేయ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసి యేషన్ ప్రతినిధులు తమ సమస్యలను ఆయనకు విన్నవించారు. చాలా ఏళ్ల నుంచి ఆటోలు నడుపుకుంటూనే జీవనం సాగిస్తున్నామని కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత కొత్త సమస్యలు వస్తున్నాయని తెలిపారు. ఆర్టీఓ ఆఫీసర్ ఆటో బ్రేకికి తీసుకుని వెళితే 1860 రూపాయలు కట్టించుకుంటున్నారని,అక్కడ ఆటో ఇంజన్‌కు మిషన్లు అమర్చి 8 రకాల పరీక్షలు చేస్తున్నారని వివరించారు. ఏ ఒక్క పరీక్ష ఫెయిలైనా మళ్లీ 1860 చలానలా కట్టి రావాలని చెబుతున్నారని, దీని వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఆయన మాట్లాడుతూ దీనిపై త్వరలోనే అన్ని ఆటో యూనియన్ల నాయకులతో సమావేశం నిర్వహించి జిల్లా రవాణా శాఖాధికారికి వినతి పత్రం సమర్పి ద్దామని పేర్కొన్నారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోతే ఉద్యమం చేయడానికి కూడా సిద్ధంగా ఉంటామని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు బొంత శ్రీహరి, ఇసుకపల్లి శ్రీనివాస్,వై%–%జంక్షన్, నందం గనిరాజు జంక్షన్,ఆర్టీసి కాంప్లెక్స్ స్టాండ్,తాడితోట స్టాండ్,ఎంఎస్ఆర్ హైటెక్ బస్టాండ్ ఆటో స్టాండ్ల ప్రతినిధులు ఊడుగుల ఉమా మహేశ్వరరావు,గవర నాగేశ్వరరావు, యు.శ్రీను, బాజీ,ఎం.సుబ్రహ్మణ్యం, సూరిబాబు,మురళీ కృష్ణ, పి.నవీన్ కుమార్, మొకర గోవింద్, జి.రమణమూర్తి, కొమారపు దాసు, శ్రీరామ్మూర్తి, దవులూరి పురుషోత్తమ్,ఇరుసుల్లి రంగా, వైసిపి నాయకులు కోడి కోటా,జెకె అరుణ్, మద్రి పుష్పరాజ్, కురుమెల్లి స్వరూప్, బుద్దాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్యలో ప్రపంచ జలసం రక్షణ దినోత్సవం







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో శనివారం ఉదయం ప్రపంచ జల సంరక్షణ దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్.ఎస్.ఎస్. మరియు యూత్ క్రాస్ కి చెందిన 150 మంది వాలంటీర్లు. పాల్గొనగా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బిహెచ్.వి. రమాదేవి స్వాగత వచనాలు పలికారు. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి .వి. ఎస్ .నాగేశ్వరరావు అధ్యక్షతవహించి కార్యక్రమాన్ని నడిపించారు. ముఖ్యఅతిథిగా నీటి వనరుల శాఖకు చెందిన పి.దుర్గా గురవయ్య, విశిష్ట అతిథి గా హ్యూమన్ రైట్స్ కు డిస్ట్రిక్ట్ చైర్మన్ మరియు నగర కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ , వైస్ ప్రిన్సిపాల్ పి. డి.వి. ప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా మనిషి జీవన విధానంలో మీరు అత్యంత ముఖ్యమైనదని,ఒక మనిషికి రోజుకు 130 లీటర్లు పడతాయని, తను ఒంగోలు ఖమ్మంలో చదివినప్పుడు మూడు రోజులకు ఒకసారి మాత్రమే నీరు వచ్చేదని, నీరు లేని ప్రాంతాల్లో వాటి విలువ తెలుస్తుందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. గోదావరి జిల్లాలు 3000 టీఎంసీ సముద్రంలో కలుస్తున్నాయని, పోలవరంలో ప్రాజెక్టు కడితే ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామ లమవుతుందని, శ్రీకాకుళం రాయలసీమలో కరు వులు ఉండవని గురవయ్య తెలియచేశారు. కొంత మంది తమ పొలాలకు నీరు పెట్టుకుని, మిగిలిన పొలాలకు వెళ్లకుండా ఎంతో నీరును విద్యుత్తును వృధా చేస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. ఈ సందర్భంగా జి.వి.ఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ తను చైనా వెళ్లి వచ్చానని అక్కడ ప్రతి ఆరు అడుగులకు ఒక చెట్టు ఉంటుందని, వారి సాఫ్ట్వేర్ కూడా అత్యుత్తమ మైనదని, మనకు 11% జనాలు ఉంటే వారికి 3% మాత్రమే ఉన్నదని చెప్పారు. ప్రతి ఒక్కరూ జల సంరక్షణకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. వైస్ ప్రిన్సిపాల్ పి.డి.వి. ప్రసాద్ మాట్లాడుతూ మనకు గోదావరినది ఉన్నది కాబట్టి నీటి విలువ తెలియడం లేదని విద్యార్థులు కూడా కొళాయి తిప్పి వదిలేస్తున్నారని తన అనేకసార్లు గమనించినట్లు చెబుతూ , మనకు బంగాళాఖాతం ఉండడం నీరు సమీపంగా ఉన్నదని, మన భారతదేశం ద్వీపకల్పమని, అంటే నీటికి లోటు ఉండదని, ఆంధ్రప్రదేశ్లో నదీ జలాల వలన వ్యవ సాయము పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందాయని నీటిని వృధా చేయకూడదని తెలియజేశారు. హ్యూమన్ రైట్స్ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ మీరు లేక ఎన్నో రాష్ట్రాలు అతలాకుతలం అవుతున్నాయని, పల్లెటూర్లకు కూడా కొళాయిలు వచ్చి నేడు ఇబ్బందులు దూరమయ్యాయని, ఆదిత్యలో ఇలాంటి మంచి కార్యక్రమం జరిపినందుకు తనకు ఆనందకరంగా ఉన్నదని, నిన్నటి ఫిఫ్త్ సెమ్ ఫలితాలను విని తాను ఎంతో ఆనందించానని అన్ని రంగాల్లో ముందుం టున్నందుకు అభినందించారు. ఏబీవీపీ సత్య మాట్లాడుతూ అమెరికాలో జార్జ్ బుష్ దగ్గర నుండి నేటి ట్రంప్ వరకు భయపడే దేశం ఒకటే దేశమని అదే యువతీ యువకులు ఉన్న దేశం భారతదేశం అని, భారతదేశ కీర్తి విశ్వ ప్రపంచ స్థాయికి వెళ్లిందని, నేడు వివేకానందుని బాటలో మనమంతా కలిసి పనిచేసి అన్ని రంగాలలో దేశాన్ని అత్యున్నత స్థాయిలో నిలబెట్టాలని, జలాన్ని సంరక్షించు కోవలసిన అవసరం ప్రతి ఒక్కరికి ఉన్నదని తెలియ జేశారు. ప్రిన్సిపాల్ సిహెచ్ ఫణి కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ కె.మహేశ్వరి వందన సమర్పణ చేయగా, పోలుకొండ సాయి ఎన్.ఎస్.ఎస్ .వాలంటీర్లతో కలిసి వేదిక బాధ్యత ులను నిర్వహించారు. నీటి సంరక్షణకు ఇంతకు మంచి కార్యక్రమం నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లను డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి అభినందించారు.

## కాపునాడు రాజమండ్రి గౌరవ అధ్యక్షుడిగా

# ఆకుల వెంకటేశ్వర రావు



**రాజమహేంద్రవరం విశ్వం వాయిస్ న్యూస్:** కాపునాడు రాజమండ్రి గౌరవ అధ్యక్షుడిగా ఆకుల ఆకుల వెంకటేశ్వరరావు నియమి తులయ్యారు. దేవిచౌక్ లోని కాపునాడు కార్యాలయంలో శనివారం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజమండ్రి కాపునాడు కార్యవర్గానికి గౌరవ అధ్యక్షుడిగా సీనియర్ కాపు నాయకులు, నగర ప్రముఖులు అయినటువంటి ఆకుల వెంకటేశ్వర రావుని కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం ఆకుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాపునాడు సంఘానికి సదా అందుబాటులో ఉండి నా వంతుగా కాపు సంఘీయులకు సహకారాలు అందజేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాపునాడు ఉభయగోదావరి జిల్లాల అధ్యక్షులు గుదే రఘు నరేష్, పార్లమెంట్ అధ్యక్షులు ముమ్మిడి వీరబాబు, నగర అధ్యక్షులు విన్నావాసు, రూరల్ అధ్యక్షులు దేశీ నీడి రాంబాబు, రాజానగరం అధ్యక్షులు కాళ్ల చక్ర రావు, నాలంశెట్టి వీరబాబు, వురింకల సతీష్, ర్యాలీ రామకృష్ణ, పిల్ల దుర్గాప్రసాద్, పసలపూడి లక్ష్మీనారాయణ, తలారి శ్రీనివాస్, మునగాల భాస్కర్, ఇమ్మిడిశెట్టి దుర్గాదేవి, సింహాద్రి నాగభూషణం,బచ్చు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబుకు ఘన సన్మానం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** అనపర్తి నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో సిపిఐ(ఎంఎల్) పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబును ఘనంగాశాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పలివెల వీరబాబు మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలు, నాయకులు చేసిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు. అంతేకాకుండా, రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు మాట్లాడుతూ, పలివెల వీరబాబు నాయకత్వంలో పార్టీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై పోరాటంలో పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని వారు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# వాహనదారులకు లైసెన్స్ తప్పనిసరి-లతశ్రీ ఎస్ ఐ



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలో పోలీసు వారు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లతా శ్రీ, పోలీస్ సిబ్బంది వాహనదారులకు,లైసెన్స్ లేని వారికి అవగాహన కల్పించారు. ప్రతి తప్పనిసరిగా లైసెన్సు పొంది ఉండాలని, ద్విచక్ర వాహనదారులు లైసెన్సు, హెల్మెట్ తప్పనిసరిగా పొంది ఉండాలని లత శ్రీ తెలిపారు. అలాగే పిల్లలకు వాహనాలు ఇచ్చిన వారిని, వారి తల్లిదండ్రులను పిలిపించి మరీ వారికి కూడా కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది కనుక పిల్లల తల్లిదండ్రులు పిల్లలకి వాహనాలు ఇచ్చేటప్పుడు జాగ్రత్త వహించాలని, 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, ఎస్సై లత శ్రీ తెలిపారు.

# చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలి



**ముంచింగిపుట్టు, విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని బాబుసాల గ్రామ పంచాయతీ బళ్ళుగూడ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారులను సిపిఎం మండల కార్యదర్శి కొర్ర త్రినాథ్ పరామర్శించారు. ఈ సందర్భంగా త్రినాథ్ మాట్లాడుతూ, బల్లుగూడ గ్రామంలో గత వారం రోజులుగా ముగ్గురు చిన్నారులకు దగ్గు, జలుబు, జ్వరం తో పాటు శరీరంలో చిన్న చిన్న కురుపులతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ తూతూ మంత్రంగా వైద్య శాఖ సిబ్బంది వైద్య సేవలు అందించారని ఆగ్రహించారు. ముంచంగిపుట్టు, పాడేరు జిల్లా ఆసుపత్రిలో 14 మంది చిన్నారులు వైద్యం పొందుతున్నారన్నారు. గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత రెండు ఏళ్లుగా మంచి నీటి కోసం అమర్చిన సోలార్ ప్లాంట్ మరమ్మతులకు గురైనప్పటికి అధికారులు స్పందించలేదన్నారు. ఇంటింటికి కుళాయి నీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఎంఎం శ్రీను, కె.నర్సయ్య, పి.దళపతి, దేవన, గ్రామస్థులు చిరంజీవి, సాంబ, కే శ్రీను, కామేష్, రమేష్ పాల్గొన్నారు.







## అమాయక ఆదివాసీలపై

# దాడులు తగవు...!

**ఆదివాసీ రైతులను దగా చేస్తున్న వ్యాపారులు**

**ఏజెన్సీలో పిసా యాక్ట్ పటిష్టంగా అమలు చేయాలి**

**రాయనపేట పంచాయతీ పీసా కార్యదర్శులు గొంది వెంకటేశ్వర్లు , పూనెం గోపాల్**







**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :**
ఏజెన్సీ ప్రాంతంలోని అమాయక ఆదివాసీలపై వ్యాపారస్తులు చేస్తున్న దాడులు తగవని, ఆదివాసి రైతులను వ్యాపారస్తులు, దళారులు పెద్ద ఎత్తున దగా చేస్తున్నారని రాయనపేట పంచాయతీ పీసా కమిటీ కార్యదర్శులు గొంది వెంకటేశ్వర్లు , పూనెం గోపాల్ దుయ్యబట్టారు. ఎటపాక మండల పరిధి లోని రాయనపేట గ్రామపంచాయతీలో శనివారం నిర్వహించిన సమావేశంలో వారిరువురు మాట్లాడారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన కొందరు విత్తనాలు, పురుగుమందుల వ్యాపారస్తులు, దళారులు ఆంధ్ర ప్రాంత పరిధిలో వ్యాపారం చేస్తూ పిసా యాక్టును ధిక్కరిస్తూ అమాయక ఆదివాసి రైతులను మోసం చేస్తున్నారని, అధిక వడ్డీలకు అప్పులు ఇస్తూ కట్టలేని వారిపై దాడులకు తెగబడు తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా నాణ్యత లేని వస్తువులను సైతం అంటగడుతూ అధిక రేట్లతో పైసలు దండు కుంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభు త్వం రాష్ట్రం లోని ఏజెన్సీ ప్రాంతంలో పిసా యాక్టును పటిష్టంగా అమలు చేస్తూ ఉంటే కొందరు తెలంగాణ వ్యాపారస్తులు మాత్రం యాక్టును లెక్కచేయకుండా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఏజెన్సీలోని ఆయా పంచాయతీల పరిధిలోని పిసా కమిటీలను దిక్కరించి ఆదివాసి రైతులను ఇబ్బం దులకు గురి చేస్తే తగు చర్యలు తీసుకునేలా చింతూరు ఐటిడిఏ పీఓ, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని రా యనపేట పంచాయతీ పీసా కమిటీ కార్యదర్శులు గొంది వెంకటేశ్వర్లు, పూనెం గోపాల్ హెచ్చరించారు.

# పారిశుధ్య సమస్య.. పరిష్కరించండి..మహాప్రభో!

**రాజమండ్రి లింగంపేట,రెండోవ వీధి కాలవలలో.. నిలిచిపోతున్న మురుగునీరు**

**పారిశుధ్య కార్మికుల శ్రమ తప్పా..ఫలితం లేదు**

**విపరీతమైన.. దురవాసన.. దోమల బెడదా.**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
స్థానిక లింగంపేట రెండవ వీధిలో మురుగు నీరు కాలవల పరిస్థితి మరీ దారుణంగా వుంది. ప్రతీ రోజు ఉదయం పారిశుధ్య కార్మికులకు.. సమాధానం లేని ప్రశ్నలాగా మారింది. వీధిలోని స్థానికులు దగ్గర ఉండి.. కాలవ శుభ్రం చేయించుకుంటున్న.. పారిశుధ్య కార్మికుడు.. శక్తీ వంచన లేకుండా శ్రమించిన.. దక్కని ఫలితం..వీధి చివరినుండి వచ్చే మురుగునీరు.. నిలువ వుండిపోవడం ప్రధాన కారణం.. వీధిలోని కాలువ గుంత కిందకి ఉండడం.. ప్రధాన కాలవ గుంత పైకి ఉండడమే.. మురుగు నీరు నిలువ ఉండడానికి కారణమని.. స్థానికులు మరియు పారిశుధ్య కార్మికులు తెలుపుతున్నారు. అధికారులు కనికరించి తమ సమస్యకు తగిన పరిష్కారం చూపాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# డిల్లీ ఐఎన్టీయూసీ జాతీయ సదస్సులో జిల్లా అధ్యక్షుడు దొంతుమళ్ళ రామ్ కుమార్






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ఢీల్లీ లోని ఇందిరా భవన్ లో జరిగిన అల్ ఇండియా అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల కాంగ్రెస్ పార్టీ (ఐఎన్టీయూసీ) తూర్పుగోదావరిజిల్లా చైర్మన్ దొంతుమళ్ళ రామ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే దర్శి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కైపు వెంకట కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో భాగంగా ఆంధ్రప్రదేశ్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు అలాగే రైతులు గిట్టుబాటు ధర లేక వాళ్ళ ఇబ్బందులను అలాగే బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ మీద వాళ్ళ వైఖరి గురించి చర్చించారు. అలాగే ప్రభుత్వంలోని కాంట్రాక్ట్ ఉద్యోగస్తుల జీతాల గురించి నిరుద్యోగులకు ఇస్తానన్న నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడం, జాబ్ క్యాలెండర్, అలాగే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తానని అబద్ధం చెప్పిన కూటమి ప్రభుత్వం వైఖరికి నిరసన తెలిపారు. అలాగే దొనకొండలో ఇండస్ట్రియల్ కారిడార్ పెడతామని పెట్టకపోవడం గురించి బిజెపి చేస్తున్న మతాల మధ్య గొడవలు మహిళల మీద ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న అఘాయిత్యాల గురించి కార్యవర్గం సమావేశంలో చర్చించారని దొంతుమళ్ళ రామ్ కుమార్ చెప్పారు. సమావేశంలో మాజీ సీఎం దిగ్విజయ్ సింగ్,కె.కె.సి.నేషనల్ చైర్మన్ ఉదిత్ రాజు,వైస్ చైర్మన్ నవాబ్, ఆంధ్రప్రదేశ్ కె.కె.సి.ఇన్చార్జి డాక్టర్ సి.ఎస్.మమత, ఆంధ్రప్రదేశ్ చైర్మన్ కె.వి.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# దాతృత్వం,ధార్మిక చింతనే రంజాన్ విశిష్టత

## - ముస్లిం సోదరులకు గన్ని ఇఫ్తార్ విందు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
క్రమశిక్షణ, దాతృత్వం,ధార్మిక చింతన కలయికే రంజాన్ మాసం విశిష్టత అని గుడా మాజీ చైర్మన్,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు. పవిత్ర రంజాన్ సందర్భంగా మెయిన్ రోడ్డులో ఉన్న రాయల్ మాస్క్( పెద్ద మసీదు)లో ముస్లిం సోదరులకు గన్ని కృష్ణ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు గన్ని కృష్ణ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణు గోపాల రాయుడు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్,టిఎన్టీఇయుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు తదితరులు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గన్ని కృష్ణ మాట్లాడుతూ సేవా ధృక్పదానికి,సహనానికి ప్రతీక రంజాన్ పండుగను నిర్వహిస్తారని పేర్కొన్నారు. నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్టగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని అన్నారు. అల్లా ఆశీస్సుల కోసం రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు విరివిగా దానధర్మాలు చేస్తారని పేర్కొన్నారు. రాయల్ మాస్క్ అధ్యక్షులు ఎస్.ఎ.కరీం మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ప్రతి ఏటా గన్ని కృష్ణ మసీదుకు వచ్చి అందరికి శుభాకాంక్షలు తెలియజేయడం సంతోషమన్నారు. ముస్లిం పెద్దలు, గౌరవ సలహాదారులు అసదుల్లా అహ్మద్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు గన్ని కృష్ణ ప్రతి ఏటా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఆనంద మన్నారు. ఆయన ఎప్పుడూ ముస్లింల సంక్షేమానికి కృషి చేస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గన్ని కృష్ణ, ఇతర నాయకులను రాయల్ యూత్ సభ్యులు,ముస్లిం పెద్దలు ఎస్ఎ గఫూర్, సన్స్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాటూరి రంగారావు, పార్టీ నాయకులు మజ్జి రాంబాబు,శెట్టి జగదీష్, బుడ్డిగ రాధా, ఉప్పులూరి జానకిరామయ్య, జక్కం పూడి అర్జున్,నల్లం ఆనంద్,బిజెపి నాయకులు కురగంటి సతీష్,రాయల్ మాస్క్ ట్రస్టీలు ధన్ షా వలీ,ఎండి మూసా,రాయల్ యూత్ సభ్యులు మాలన్ భాషా, ఖాదర్ భాషా,బషీర్ ,మౌజన్ ఇబ్రహీం, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రెహ్మాన్,గన్ని వ్యక్తిగత సహాయకులు అబ్దుల్ ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల 13వ వార్షికోత్సవం



**అరకు, విశ్వం వాయిస్ న్యూస్:**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 13వ కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్ ప్రారం భించారు. ఈ సందర్భంగా కళాశాలల ప్రిన్సిపాల్ మాటా ్లడుతూ 2024-25 విద్యా సంవత్సరంలో కళాశాల సాధించిన ప్రగతిని తెలియజేస్తూ విద్యార్థులందరూ నేటి విద్యా విధానాన్ని అనుసరిస్తూ ఉన్నత స్థాయిని అధిరోహించాలన్నారు. ముఖ్యఅతిథి అయిన స్థానిక సిఐ ఎల్ హిమగిరి మాట్లాడుతూ డిగ్రీ పూర్తి చేసుకొని వెళుతున్న విద్యార్థులు మరింత ఉన్నత జ్ఞానాన్ని సంపా దించడం కోసం ప్రయత్నం చేయాలన్నారు, చెడు అలవాట్లకు దూరంగా ఉండి గంజాయి, నాటు సారా, ఖైనీ, గుట్కా ,సైబర్ క్రైమ్ అలాగే ఆన్లైన్ మోసలకు దూరంగా ఉండి మీయొక్క తల్లి దండ్రులకు అలాగే కాలేజీ యాజమాన్యం కు, అల్లూరి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. సి పి డి సి మెంబర్లు మయూర్ రాజు, రామరాజు మాట్లాడుతూ సీనియర్ విద్యార్థు లను జూనియర్స్ ఆదర్శంగా తీసుకో వాలన్నారు. కార్యక్రమంలో ఐక్యుఎసి కోఆర్డినేటర్ డాక్టర్ పి కొండబాబు, దండకారణ్య విద్యాసంస్థల ప్రతినిధి శ్రీను మాస్టర్, హాస్టల్ వార్డెన్స్ వైకుంఠమ్ సార్,విజయ మేడం,ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు పి నాగ బాబు, వై విజయలక్ష్మి, ఎం అనిత కుమారి, మహిళా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె ధర్మారావు, ప్రభు త్వ డిగ్రీ కళాశాల, మహిళా కళాశాలల అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సాంకేతికతతో విద్య వ్యవస్థలో సమూల మార్పులు

**సమాజ ప్రయోజనకరముగా పరిశోధనలు కొనసాగాలి.**

**ఆచార్య అల్లం శ్రీనివాసరావు,**

**ఉపకులపతి, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం**



**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్:**
ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆధునిక సాంకేతికతను జోడించి విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావచ్చు అని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం, ఉపకులపతి, ఆచార్య అల్లం శ్రీనివాసరావు అన్నారు. వర్సిటీ ఫిజిక్స్ విభాగం ఆధ్వ ర్యంలో బహుళ క్రియాత్మక పదార్థాలలో ఉద్భవిస్తున్న పోకడలు మరియు పురోగతులు అంశంపై రెండు రోజుల యు జి సి జాతీయ సదస్సు గురువారం ప్రారం భమైంది. కార్యక్రమానికి వర్సిటీ ఉపకులపతి ఆచార్య కే. గంగాధరరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ విశ్వవి ద్యాలయాల్లో జరుగుతున్న పరిశోధనలు సమాజానికి ప్రయోజనకరంగా మారాలని తెలిపారు. నూతన విద్యా విధానం వల్ల విద్య రంగంలో సంస్కరణలు రావడంతో పాటు, కొన్ని సవాళ్లు కూడా ఎదురుకోవాల్సి వస్తుందని చెప్పారు. దేశంలోకి ప్రైవేట్ యూనివర్సిటీల రాకతో ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో పరిశోధన ఇతర అంశాలను పటిష్ట పరచి విద్యార్థులను ఆకర్షించే విధంగా అడుగులు వేయాలని సూచించారు. భవిష్యత్తు కాలంలో క్వాంటం ఫిజిక్స్ నిష్ణాతులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెండుగా లభిస్తాయని తెలిపారు. వర్సిటీ ఉపకులపతి ఆచార్య కే. గంగాధరరావు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం పాత్ర రోజురోజుకు పెరుగుతుందన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులు, పరిశోధకులు దృష్టి సారిస్తేనే ఉత్తమ ఫలితాలను పొందవచ్చు అన్నారు. గృహ వినియోగానికి ఉపయోగపడే పరికరాల నుండి, స్పేస్ టెక్నాలజీకి అనుగుణంగా పరికరాల తయారీలో ఫిజిక్స్ పాత్ర కీలక మన్నారు. అన్ని రంగాల్లో టెక్నాలజీతో సమూల మార్పులు జరుగుతాయని వివరించారు. వర్సిటీ రెక్టర్ ఆచార్య కే. రత్నశిలామణి మాట్లాడుతూ స్పేస్ టెక్నాలజీ రోబోటిక్స్ వంటి రంగాలలో ఉపాధి అవకాశాలను కైవసం చేసుకునేందుకు ఆ దిశగా విద్యార్థులు ప్రయత్నాలు కొనసాగించాలని కోరారు. మెటీరియల్ తయారీ మరిన్ని నవకల్పనలు రావాలని చెప్పారు. వర్సిటీ రిజిస్టర్ ఆచార్య జి. సింహాచలం మాట్లాడుతూ సమాజంలో ప్రతి రంగంలో వినియోగిస్తున్న వస్తువుల తయారీలో జీవ సాంకేతికత అంశాలు ప్రాధాన్యం కలిగి ఉన్నాయని తెలిపారు. సాలి పురుగు నుండి విడుదలయ్యే ఫైబర్ను బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ తయారీకి వినియోగిస్తున్నారని తెలిపారు. జాతీయ సదస్సు డైరెక్టర్ ఆచార్య చేబ్రోలు లింగరాజు మాట్లాడుతూ, వర్సిటీ, యూజీసీ సౌజన్యంతో నిర్వహిస్తున్న జాతీయ సదస్సుకు 150 పైగా పరిశోధన వ్యాసాలు వచ్చాయని తెలిపారు. వివిధ రంగాలలో నిష్ణాతులచే ఉపన్యాసాలు అందిస్తున్నట్లు చెప్పారు. ఉత్తమ పరిశోధన వ్యాసాలను అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితం చేస్తామని వెల్లడించారు. పర్యావరణ హితమైన సాంకేతికతతో కాలుష్య నివారణ డి ఆర్ డి ఓ సైంటిస్ట్ డాక్టర్ కే. వీరబ్రహ్మం. పర్యావరణహితమైన సాంకేతికతతో ఎలాంటి కాలుష్య నివారణ చేపట్టవచ్చని డి ఆర్ డి ఓ సైంటిస్ట్ డాక్టర్ కే. వీరబ్రహ్మం అన్నారు. తొలి రోజు జాతీయ సదస్సులో కీలక ఉపన్యాసం అందిస్తూ... పెరుగుదల కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి పౌరుడు కృషి చేయాలని తెలిపారు. ప్లాస్టిక్ వస్తువులను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా నిర్ణయించిన చెత్తబుట్టలో వేయాలని సూచించారు. పాలిథిన్ ప్లాస్టిక్ బ్యాగులు భూమిలో కలవడానికి దాదాపు 500 సంవత్సరాలు పడుతుందని చెప్పారు. ఈ సంచులను వినియోగించడం వల్ల కాలుష్య కారణంతో పాటు, పశువులు తినడం వల్ల ప్రాణహాని నెలకొంది అన్నారు. ప్లాస్టిక్ వాటికి ప్రత్యామ్నాయంగా డి ఆర్ డి ఓ వారు బయో డీగ్రేడబుల్ సాంకేతికత తో బ్యాగులను తయారు చేయటం, పరిశ్రమల ఔత్సాహికులకు శిక్షణ ఇవ్వటం, అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలు, ఎం ఎస్ ఎం ఈ, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి బయో డిగ్రేడబుల్ పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించాలన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఏకకాల వినియోగించే ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, ప్లేట్లు, కప్స్ తదితర వస్తువుల తయారీపై నిషేధం ప్రకటించింది. బయో డిగ్రేడబుల్ క్యారీ బ్యాగులు 90 నుండి 120 రోజుల్లో ఎరువుగా మారుతుందని, పశువులు ఆహారముగా తిన్న ఎలాంటి నష్టాలు ఉండమని తెలిపారు. కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య వీరయ్య, ఓ ఎస్ డి, వైస్ ప్రిన్సిపల్ ఆచార్య ఆర్ వి ఎస్ ఎస్ రవికుమార్, సదస్సు కో కన్వీనర్ ఆచార్య వి రవికుమార్, ఆచార్య జి నాగరాజు, విశ్రాంత ఆచార్యులు వీరయ్య, దూర విద్యా కేంద్రం పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య రామచంద్రన్, వర్సిటీ పీజీ ప్రవేశాల సంచాలకులు ఆచార్య బ్రహ్మాజీ, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాటి దివంగత నేత వైఎస్సార్ నుంచి నేటి వైఎస్ జగన్ వరకు

**- మర్రి రాజశేఖర్ గౌరవాన్ని తగ్గించలేదు**

**- తమ నాయకుడు మర్రి రాజశేఖర్‌ను మోసం చేయలేదు**

**- మాజీ మంత్రి విడదల రజిని**



**చిలకలూరిపేట, విశ్వం వాయిస్ న్యూస్:** నాటి దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి నుంచి నేటి వైఎస్సార్ సీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి వరకు ఎమ్మెల్సీ రాజశేఖర్‌కు అన్ని విధాలుగా మంచే చేశారని, ఆయన గౌరవాన్ని పెంచే విధంగానే వ్యవహరించారని మాజీ మంత్రి విడదల రజిని చెప్పారు. శుక్రవారం పట్టణంలోని ఎన్ఆర్టీ రోడ్డులో ఉన్న ఆమె నివాసంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. వైఎస్సార్ సీపీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన మర్రి రాజశేఖర్ వైసీపీ అధినేత జగన్ పై చేసిన వాఖ్యలను ఆమె ఖండించారు. 2004 ఎన్నికల్లో ఇండిపెండింట్ పోటీ చేసిన రాజశేఖర్‌కు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ ప్రచార సభలో కాంగ్రెస్ పార్టీకి కాదని, రైలు ఇంజన్‌కు ఓటు వేయాలని చెప్పి గెలిపించి ఆయన గౌరవం కాపాడారని వెల్లడించారు. 2009 ఎన్నికల్లో సైతం టికెట్ కేటాయించినా ఓటమి చెందినా ఆయనను దివంగత నేత మర్రి రాజశేఖర్ గౌరవం తగ్గించలేదని గుర్తు చేశారు. అనంతరం వైఎస్సార్ సీపీ ఆవిర్భావం అనంతరం కూడా పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహనరెడ్డి ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా నియమించి గౌరవించారని, అనంతరం ఎమ్మెల్సీ పదవి కేటాయించి, పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ పదవిని కేటాయించి గౌరవించారని వెల్లడించారు. తనను అన్ని విధాలుగా గౌరవించిన పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు మర్రి రాజశేఖర్ వీడటం. ఎమ్మెల్సీని పదవిని వదులుకొని టీడీపీకి అనుకూలంగా వ్యవహరించటం సరికాదన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు అవుతున్న సమయంలో ప్రజల గొంతుకగా మారి ప్రశ్నిస్తే మర్రి రాజశేఖర్ గౌరవం పెరిగేదన్నారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తే ఆ పదవిని టీడీపీ ఖాతాలోకే వెళుతుందన్న విషయం ఆయనకు తెలియదా అన్ని ప్రశ్నించారు. పార్టీ అదిష్టానం సూచించిన విధంగానే పార్టీ అన్నాక అనేక వ్యూహాలు ఉంటాయని, ఆ వ్యూహం ప్రకారం గెలుపు ఓటములు, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని నిర్ణయాలు ఉంటాయని రజిని వెల్లడించారు. తాను పార్టీ అధిష్టానం సూచించిన విధంగానే నడుచుకున్నానని, పార్టీ అధినేత జగన్ ఆదేశాలను తూచ తప్పకుండా అచరిస్తానని రజిని వెల్లడించారు.

సినీ వాయిస్ CINEMA

# బికినీ బీచ్‌లో త్రిధా విరహ వేదన



త్రిధా చౌదరి బీచ్ లో బోల్డ్ ఫోజ్ గుబులు పెంచుతోంది. ఈ బ్యూటీ టోన్డ్ దేహాశిరుల్ని ఎలివేట్ చేస్తూ బ్లాక్ బికినీలో అందాలు ఆరబోసింది. బికినీలు, స్విమ్ సూట్లతో దుమ్ము రేపడం త్రిధా చౌదరికి కొత్తేమీ కాదు. ఆశ్రమ్ వంటి బోల్డ్ వెబ్ సిరీస్‌లో గుబులు పుట్టించే నటనతో ఆకట్టుకున్న ఈ బ్యూటీ, వరుస ఫోటోషూట్లతో సోషల్ మీడియాల్లోను భారీ ఫాలోయింగ్ సంపాదించుకుంది. తాజాగా త్రిధా షేర్ చేసిన ఇన్‌స్టా ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్‌గా మారింది. త్రిధా చౌదరి బీచ్ లో బోల్డ్ ఫోజ్ గుబులు పెంచుతోంది. ఈ బ్యూటీ టోన్డ్ దేహాశిరుల్ని ఎలివేట్ చేస్తూ బ్లాక్ బికినీలో అందాలు ఆరబోసింది. ముఖ్యంగా త్రిధా ఒంటిపై ఆ నల్లని టాటూలు యూత్ ని ఆకర్షిస్తున్నాయి. ఇంతకుముందు త్రిధా చౌదరి ఫూల్ సైడ్ ట్రీట్ ప్రత్యేకంగా చర్చకు వచ్చింది. చిక్ స్విమ్‌వేర్ స్టైల్ లో క్యూట్ బ్యూటీ ఎంతో అందంగా కనిపించింది. దానికి భిన్నంగా ఇప్పుడు బ్లాక్ బికినీలో బీచ్ లో ఫోజులిచ్చింది. బికినీలు, స్విమ్‌సూట్‌లతో బీచ్‌వేర్ వార్డ్‌రోబ్ లో త్రిధా ప్రత్యేకతను ఈ ఫోటోషూట్లు ఎలివేట్ చేస్తున్నాయి. ప్రస్తుతం త్రిధా వరుస ఫోటోషూట్లు వైరల్ గా దూసుకెళుతున్నాయి. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. సూర్య వర్సెస్ సూర్య చిత్రంలో నిఖిల్ సరసన నటించిన ఈ భామ ఆ తర్వాత మనసుకు నచ్చింది అనే చిత్రంలోనూ నటించింది. సెవెన్, అనుకున్నదొక్కటి అయినదొక్కటి చిత్రాల్లోను నటించింది. ప్రస్తుతం వెబ్ సిరీస్ లతోను పేరు తెచ్చుకుంటోంది. కొన్నేళ్ల క్రితం స్పాట్ లైట్ అనే వెబ్ సిరీస్ లో త్రిధా అందాలు ఆరబోసిన తీరు చర్చగా మారింది. వెబ్ సిరీస్ ఆద్యంతం వేడెక్కించే లిప్ లాక్ లతో గుబులు పెంచింది. ఆ తర్వాత బాలీవుడ్‌లో షంషేరా లాంటి భారీ చిత్రంలోనూ నటించింది. ఇటీవలి వెబ్ సిరీస్ ఆశ్రమ్ 3తనకు మంచి పేరును తెచ్చింది.

# విక్రమ్ వీర ధీర శూర ట్రైలర్ టాక్..!



వీర ధీర శూర ట్రైలర్ చూస్తే విక్రమ్ లోని మాస్ ని డైరెక్టర్ పర్ఫెక్ట్ గా వాడుకున్నట్టు ఉన్నాడని అనిపిస్తుంది. చియాన్ విక్రమ్ హీరోగా అరుణ్ కుమార్ డైరెక్షన్ లో వస్తున్న సినిమా వీర ధీర శూర. హెచ్.ఆర్ పిక్చర్స్, రియా శిబు నిర్మిస్తున్న ఈ సినిమా టీజర్ ఈమధ్యనే రిలీజై ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. ఇక లేటెస్ట్ గా ఈ సినిమా ట్రైలర్ ని రిలీజ్ చేశారు చిత్రయూనిట్. వీర ధీర శూర ట్రైలర్ చూస్తే విక్రమ్ లోని మాస్ ని డైరెక్టర్ పర్ఫెక్ట్ గా వాడుకున్నట్టు ఉన్నాడని అనిపిస్తుంది. ఓ పక్క జాతర జరుగుతుంటే కొంతమంది కోసం పోలీసులు వెతుకుంతుంటారు.. ఈలోగా కాళీ రంగంలోకి దిగుతాడు. ఇంతకీ కాళీ ఎవరు అతను ఏం చేశాడన్నది సినిమా కథ. ట్రైలర్ లో విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. ముందు చెప్పినట్టు విక్రమ్ లోని ఊర మాస్ యాంగిల్ ని డైరెక్ట్ పర్ఫెక్ట్ గా ఎగ్జిక్యూట్ చేసినట్టుగా అనిపిస్తుంది. సినిమాకు అంతా సెటప్ బాగుంది. ట్రైలర్ కట్ ఆసక్తి కలిగేలా చేశారు. విక్రమ్ ఫ్యాన్స్ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మాస్ బొమ్మగా వీర ధీర శూర ఉండబోతుందని అనిపిస్తుంది. సినిమాలో విజువల్స్ కి తగిన బిజిఎం ఇంక విక్రమ్ తో పాటు ఎస్.జె సూర్య నటన అన్నీ కూడా బాగా కుదిరినట్టే అనిపిస్తున్నాయి. ఇంతకీ ఈ కాళీ ఎవరు ఏం చేస్తాడ్.. పోలీసులతో అతని ఫైట్ ఏంటి.. కాళీ చేసే మాస్ జాతర ఎలా ఉంటుంది అన్నది తెలియాలంటే మార్చి 27 వరకు వెయిట్ చేయాల్సిందే. తన ప్రతి సినిమాతో ప్రయోగాలు చేస్తూ ప్రేక్షకులను అలరించాలని చూసే విక్రమ్ ఇప్పుడు ఒక పక్కా మాస్ సినిమా వీర ధీర శూర తో వస్తున్నాడు. ఈ సినిమాను ముందు పార్ట్ 2 వదులుతున్నారు అంటేనే సినిమా మీద వీళ్లకున్న నమ్మకం ఎలాంటిదో అర్థమవుతుంది. విక్రం వీర ధీర శూర పార్ట్ 2 ని తెలుగులో ఎన్.వి.ఆర్ సినిమాస్ వాళ్లు రిలీజ్ చేస్తున్నారు. నెక్స్ట్ వీకెండ్ లో చాలా సినిమాలు రిలీజ్ ఉండగా రేసులో విక్రం వీర ధీర శూర కూడా మంచి కంటెంట్ తోనే వస్తుందని ఈ ట్రైలర్ చూస్తేనే అర్థమవుతుంది. విక్రమ్ వీర ధీర శూర ఈసారి పక్కా ప్లానింగ్ తో వస్తున్నట్టు అర్థమవుతుంది. తను చేసే సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా సరే ప్రయత్న లోపం లేకుండా కష్టపడుతున్న చియాన్ విక్రమ్ కు ఒక సూపర్ హిట్ సినిమాగా వీర ధీర శూర నిలుస్తుందా లేదా అన్నది మరికొద్ది రోజుల్లో తెలుస్తుంది.

# బాలీవుడ్‌లోని ఈ వింత అగ్రిమెంట్



'ఇస్మార్ట్ శంకర్'తో సక్సెస్‌ను దక్కించుకున్న నిధి అగర్వాల్ ఇండస్ట్రీలో ఆశించిన స్థాయిలో స్టార్‌డం దక్కించుకోలేక పోయింది. ఆ సినిమా తర్వాత ఆమె ఎంపిక చేసుకున్న ప్రాజెక్ట్‌లు తీవ్రంగా నిరాశ పరిచాయి. కానీ ప్రస్తుతం చేస్తున్న రెండు సినిమాలు ఆమె స్టార్‌డంను ఎక్కడికో తీసుకు వెళ్లే అవకాశాలు ఉన్నాయి. పవన్ కళ్యాణ్‌తో కలిసి హరి హర వీరమల్లు సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న నిధి అగర్వాల్ మరో వైపు ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న రాజాసాబ్ సినిమాలోనూ నటిస్తుంది. రాజాసాబ్ సినిమాలో ముగ్గురు హీరోయిన్స్‌లో ఒక హీరోయిన్‌గా నిధి అగర్వాల్ నటిస్తున్న విషయం తెల్సిందే. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను అందుకోబోతున్నట్లు నిధి అగర్వాల్ చాలా ఆశగా ఎదురు చూస్తుంది. నిధి అగర్వాల్ కొత్త ప్రాజెక్ట్‌లను కమిట్ అయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఆ రెండు సినిమాలు ఇదే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాకున్నా.. నిధి అగర్వాల్ రెగ్యులర్‌గా తన అందమైన ఫోటో షూట్స్‌ను సోషల్ మీడియాలో షేర్ చేయడం ద్వారా లేదంటే ఇంటర్వ్యూల కారణంగా వార్తల్లో నిలుస్తోంది. తాజాగా మరో ఇంటర్వ్యూతో నిధి అగర్వాల్ వార్తల్లో నిలిచింది. ఈసారి బాలీవుడ్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేయడం ద్వారా అందరినీ సర్‌ప్రైజ్ చేసింది. నిధి అగర్వాల్ మొదటి సినిమా హిందీలోనే నటించిన విషయం తెల్సిందే. ఆ హిందీ సినిమాలో నటించేందుకు చేసుకున్న అగ్రిమెంట్ గురించి నిధి అగర్వాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. టైగర్ ష్రాఫ్ హీరోగా నటించిన 'మున్నా మైకేల్' సినిమాలో నిధి అగర్వాల్ నటించింది. అంతకు ముందు మోడలింగ్ చేసిన నిధి అగర్వాల్ బాలీవుడ్‌లో అవకాశం రావడంతో అగ్రిమెంట్ కనీసం చదవకుండానే సైన్ పెట్టిందట. ఆ అగ్రిమెంట్‌లో హీరోతో డేటింగ్ చేయకూడదని కండీషన్ ఉందట. సినిమా షూటింగ్ పూర్తి అయ్యేంత వరకు హీరోతో రిలేషన్‌షిప్ పెట్టుకున్నట్లు తెలిస్తే భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని ఆ అగ్రిమెంట్‌లో ఉందట. ఆ విషయం తెలిసి నిధి అగర్వాల్ షాక్ అయిందట. ఇలాంటివి కూడా అగ్రిమెంట్‌లో పెడతారా అని ఆ సమయంలో ఆశ్చర్యపోయాను అంటూ నిధి అగర్వాల్ తాజా ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. ఆ తర్వాత మళ్లీ ఎప్పుడు అలాంటి పరిస్థితి ఎదురు కాలేదు అంది. బాలీవుడ్‌లో కొత్త వారు పరిచయం అయ్యే సమయంలో హీరో, హీరోయిన్స్ మధ్య రిలేషన్‌షిప్ ఏర్పడటం అనేది అప్పుడు ఇప్పుడు కామన్‌గా జరుగుతూ ఉంటుంది.



2016లో మలయాళ సినిమా 'జాకోబింటే స్వర్గరాజ్యం'తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రెబా మోనికా జాన్%ో% తన నటన, గ్లామర్‌తో చక్కటి గుర్తింపు తెచ్చుకుంది. అనంతరం 'జరుగండి' వంటి తమిళ చిత్రాల్లో నటించి కోలీవుడ్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అటు 'బిగిల్' సినిమాలో కూడా కీలక పాత్ర పోషించి మెప్పించింది. తెలుగు ప్రేక్షకులకైతే 'సామజవరగమన' మూవీ ద్వారా పరిచయం కాగా, అక్కడ తన సహజమైన నటనతో ప్రశంసలు అందుకుంది. మూడు భాషల్లో అవకాశాలను అందిపుచ్చుకుంటూ మల్టీ ఇండస్ట్రీ యాక్ట్రెస్‌గా నిలిచిపోయింది. ఇక త్వరలో రాబోయే మ్యాడ్ స్క్వేర్ లో కూడా అమ్మడు స్పెషల్ పాత్రలో ఆకట్టుకోనుంది. అయితే తన కెరీర్‌ను సినిమాలతో మాత్రమే కాకుండా, సోషల్ మీడియా వేదికగా కూడా రెబా నిరంతరం కాప్చుర్ చేస్తోంది. ప్రయాణాలు, ఫోటోషూట్స్, ఫీల్ గుడ్ మూమెంట్స్ అన్నీ కూడా తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా

# రెబా పాప మ్యాడ్ లుక్..

ఫ్యాన్స్‌తో పంచుకుంటోంది. ట్రిప్‌లో ఉన్నా, షూటింగ్‌లో ఉన్నా ఓ నవ్వు, ఓ స్టైల్ మోడ్‌లో రెబా కనిపించటం కామన్‌గా మారిపోయింది. అదే విధంగా ఈసారి కూడా తన గత రాత్రి అనుభూతులను ఓ క్యూట్ క్యాప్షన్‌తో షేర్ చేసింది %-% "గత రాత్రి గురించి" అంటూ హార్ట్ ఐకాన్, ఈవిల్ ఐ ఎమోజీ జత చేస్తూ ఓ స్టన్నింగ్ నైట్ లుక్ ఫోటో సిరీస్‌ను పోస్ట్ చేసింది. ఈ పిక్స్‌లో రెబా మోనికా ఓ బ్రౌన్ లేస్ ఫుల్ హ్యాండ్ డ్రెస్‌లో అదరగొట్టింది. క్యూట్ హీల్ సాండల్స్‌తో వాలుగా చూసేలా ఇచ్చిన స్టైల్ పోజులు అందరినీ మంత్రముగ్ధుల్ని చేశాయి. ప్రత్యేకంగా ఓ ఫోటోలో బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి నిలబడి ఇచ్చిన పోజ్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతోంది. రెస్టారెంట్ లైట్‌లో పడిన లైటింగ్, రెబా లుక్, ఆమె ఎక్స్‌ప్రెషన్ ఇవన్నీ కలసి ఈ ఫోటోలను ఇంకొక లెవెల్‌కు తీసుకెళ్లాయి. కామెంట్స్‌లో నెటిజన్లు 'ఫైర్', 'గార్జియస్', 'ఫెషన్ ఐకాన్' అంటూ ప్రశంసలతో ఓ రేంజ్‌లో రెస్పాండ్ అవుతున్నారు.ంం



తెలుగు యూట్యూబ్ ప్రపంచం నుంచి తెరపైకి వచ్చి, కాస్త ఆలస్యంగా అయినా తన కెరీర్‌ను స్టేడిగా సెట్ చేసుకుంటోంది నటి వైష్ణవి చైతన్య. తొలి అవకాశమే అల్లు అర్జున్ 'అల వైకుంఠపురములో' చిత్రంలో చిన్న పాత్రలో వచ్చింది కానీ అసలైన గుర్తింపు మాత్రం 'బేబి' సినిమా ద్వారా వచ్చింది. ఆ సినిమా బ్లాక్ బస్టర్ అవడంతో ఆమె నటన, ఎంపిక చేసిన కథలపై సినీ ఇండస్ట్రీ దృష్టి పడింది. నెక్స్ట్ ఆమె నటించిన జాక్ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. అలాగే పలు ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉన్న ఈ బ్యూటీ సోషల్ మీడియాలోనూ మంచి ఫాలోయింగ్ సంపాదించింది. ఇప్పుడు లేటెస్ట్ గా వైష్ణవి తన లేటెస్ట్ ఫోటోషూట్‌లో కనిపించిన స్టన్నింగ్ లుక్‌తో అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. నలుపు రంగు డిజైనర్ సిల్క్ డ్రెస్ లో మెరిసిపోయిన వైష్ణవి.. తన మోడ్రన్ అవతారాన్ని స్టైలిష్‌గా ప్రదర్శించింది. మాచింగ్‌గా ట్రెండీ బ్లాక్ షర్ట్ బ్లౌజ్ ధరించి, హై ఫ్యాషన్ డ్రెస్‌కు ఓ డిఫరెంట్ టచ్ ఇచ్చింది. దీని వల్ల ఆమె లుక్ మరింత రిచ్‌గా అనిపించింది. ఈ ఫోటోల్లో వైష్ణవి వేసిన జ్యూయెలరీ, స్పెషల్ మెడ చైన్, సింపుల్ మేకప్, స్మోకీ ఐలైనర్ అన్నీ కలిపి ఆమెను కొత్తగా చూపించాయి. స్టైలిష్ హీల్ సాండల్స్, తక్కువ హెయిర్ బన్ స్టైల్ ఆమె లుక్‌ను మరో లెవెల్‌కు తీసుకెళ్లాయి. "ఇంత గ్లామర్ వైష్ణవి దగ్గర చూసి ఆశ్చర్యపోతున్నాం" అంటూ నెటిజన్లు

# జాక్ పిల్ల గ్లామర్ డోస్

కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఒక యూత్‌ఫుల్ హీరోయిన్ నుంచి ఇలాంటి సీరియస్ క్లాస్ లుక్ రావడం అంత ఈజీ కాదు. ఫొటోగ్రఫీ కూడా సింపుల్ టోన్‌లో ఉండటంతో ఆమె డ్రెస్ ఎక్స్‌ప్రెషన్లు హైలైట్ అయ్యాయి. ఆమె స్థిరమైన గ్లామర్ గ్రోత్ చూసి, అభిమానులు సర్‌ప్రైజ్ అయ్యారు. ప్రస్తుతం వైష్ణవి చేసిన ఈ లుక్ ఇంటర్నెట్‌లో ట్రెండ్ అవుతోంది. అభిమానులు "బ్లాక్ మ్యాజిక్", "బేబీ క్యూట్ నుంచి స్టన్నింగ్ బ్యూటీగా మారిపోయావ్" అంటూ సోషల్ మీడియాలో రచ్చ చేస్తున్నారు. నటనతో పాటు స్టైల్‌లోనూ వైష్ణవి తనదైన ముద్ర వేసిందని అంటున్నారు.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com